News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :213 | ఖమ్మం | శనివారం సెప్టెంబర్ 13, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## బీసీల గురించి బీఆర్ఎస్ వాళ్లకు మాట్లాడే అర్హత లేదు

- బీసీ రిజర్వేషన్ల విషయంలో.. మా చిత్తశుద్ధిని శంకించాల్సిన పని లేదు
- పదేండ్లు అధికారంలో ఉండి బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదు: మంత్రి సీతక్క



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో చిత్తశుద్ధి ఉందని, తమ ప్రయత్నాన్ని ఎవరూ శంకించాల్సిన అవసరం లేదని మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం కామారెడ్డిలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్? అలీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి కేంద్రానికి పంపామని, దీనిపై కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. బీసీల గురించి బీఆర్ఎస్? వాళ్లకు మాట్లాడే అర్హత లేదని, పదేండ్లు అధికారంలో ఉండి బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బీఆర్ఎస్? వాళ్లకు నచ్చడం లేదన్నారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి చేయకపోగా సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. ఉద్యోగాల

వివరాలు 2లో..



## దక్షిణాది కుంభమేళాలా
# గోదావరి పుష్కరాలు

- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- ఒకే రోజు 2 లక్షల మంది వచ్చినా ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు
- శాశ్వత ప్రాతిపదికన పనులు
- సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. బాసర నుంచి భద్రాచలం వరకు నదీ తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతోపాటు అన్ని ప్రధాన దేవాలయాలను అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. దక్షిణ భారత కుంభమేళా తరహాలో ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నద్ధతపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. 2027 జులై 23 నుంచి మొదలయ్యే గోదావరి పుష్కరాలకు దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వత మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలని సూచించారు. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రహదారుల నిర్మాణం, వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లు, అవసరమైన అన్ని వసతులు ఉండేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరేలా..

"ప్రస్తుతం ఉన్న పుష్కర ఘాట్లను విస్తరించాలి. రోడ్లు, ఇతర వసతులకు శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టాలి. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం

వివరాలు 2లో..


## మూడు రాజధానులపై వైసీపీ యూటర్న్..



ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతి స్థానంలో మూడు రాజధానుల ఏర్పాటు కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసి విఫలమైన జగన్. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత రూటు మార్చారు. అమరావతిలో రాజధాని

వివరాలు 2లో..

## నేడు ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన



న్యూ ఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు (శనివారం) మణిపూర్‌లో పర్యటించనున్నారు. అల్లర్లు, హింసాత్మక సంఘటనలతో అట్టుడికిపోయిన చురాచాంద్ పూర్ ను సందర్శించనున్నారు. శాంతి భద్రతలు పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతోండటం, మణిపూర్ పై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారంటూ ప్రతిపక్షాలు నిలదీస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన ఈ పర్యటన చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇందులో భాగంగా బాధిత కుటుంబాలను కలుసుకోనున్నారు. తన పర్యటన సందర్భంగా

వివరాలు 2లో..

## కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా

- ఈ నెల 15న బీసీ డిక్లరేషన్ సభ నిర్వహించాలని నిర్ణయించిన కాంగ్రెస్
- పలు జిల్లాల్లో భారీ వర్షాలు ఉండటంతో సభ వాయిదా
- అధికారికంగా ప్రకటించిన టీపీసీసీ



కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా పడింది. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభను నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో సభను వాయిదా వేస్తున్నట్లు టీపీసీసీ ప్రకటించింది. ఈ సభను తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

వివరాలు 2లో..

## వారంలోపు నివేదిక అందించాలి



### తురకపాలెం' మరణాల పై మంత్రి సత్యకుమార్

గుంటూరు జిల్లా తురకపాలెం మరణాలకు దారితీసిన కారణాల పై సమగ్రనివేదికను వారంలోగా అందించాలని వైద్య శాఖ అధికారులను ఆ శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఈ అంశం పై సచివాలయంలో శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుస మరణాల గురించి జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లే సమయంలో జ్వరపీడితులు ఎక్కువగా ఉంటే ఆ సమాచారం జిల్లా అధికారుల

వివరాలు 2లో..

## మోదీ తల్లి పై కాంగ్రెస్ వివాదాస్పద ఏఐ వీడియో.. బీజేపీ ఫైర్




పాట్నా: బిహార్ కాంగ్రెస్ మరోసారి వివాదంలో చిక్కుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆయన దివంగత మాతృమూర్తి హీరాబెన్ మోదీ పోలికలతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో రూపొందించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. 36 సెకెండ్ల ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది.

వివరాలు 2లో..

## అది చిన్న విషయం కాదు..

### ఆ నిర్ణయంతో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్నాయి: ట్రంప్

- భారత్‌పై 50 శాతం సుంకం.. సంబంధాలు దెబ్బతిన్నాయన్న ట్రంప్
- రష్యా నుంచి ఆయిల్ కొనడమే టారిఫ్‌లకు కారణమని వెల్లడి
- ఇది అంత తేలికైన నిర్ణయం కాదని వ్యాఖ్య
- ఈ నిర్ణయం ఇరు దేశాల మధ్య విభేదాలు సృష్టించిందని అంగీకారం
- త్వరలోనే ప్రధాని మోదీతో మాట్లాడతానన్న అమెరికా అధ్యక్షుడు



రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్నందుకు తాము విధించిన 50 శాతం దిగుమతి సుంకం (టారిఫ్), ఇరు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. ఇది ఇరు దేశాల మధ్య విభేదాలకు కారణమైందని ఆయన తొలిసారి బహిరంగంగా వ్యాఖ్యానించారు. శుక్రవారం ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "రష్యాకు భారత్ అతిపెద్ద వినియోగదారు. వారు రష్యా నుంచి చమురు కొంటున్నందుకే నేను 50 శాతం టారిఫ్ విధించాను. ఇది అంత తేలికైన నిర్ణయం కాదు. ఈ నిర్ణయం చాలా పెద్దది. ఇది భారత్‌తో విభేదాలకు దారితీసింది" అని 'ఫాక్స్ %ఁ% (ఫ్రెండ్స్)' కార్యక్రమంలో ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి నేపథ్యంలో పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించగా, వాటిని పక్కనపెట్టి భారత్ చమురు కొనుగోళ్లను కొనసాగించడంతో అమెరికా ఈ కఠిన చర్యలు తీసుకుంది.

వివరాలు 2లో..

## మేం ఎవరిపైనా పెత్తనం చెలాయించట్లే..

### మాకు అందరికి బాస్ అతనే: హైడ్రా కమిషనర్ రంగనాథ్



- మ్యాన్ హెూల్‌లో పడిపోయిన చిన్నారి ఘటనపై హైడ్రా కమిషనర్ రియాక్షన్
- ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టినట్లు వెల్లడి
- సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని వివరణ
- మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి బాధ్యుడన్న రంగనాథ్

వివరాలు 2లో..



## ఇక బొగ్గు గనుల వేలంలో సింగరేణి

- గత పాలకులు సంస్థ పాల్గొనకుండా అడ్డుకున్నారు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఇక నుంచి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు గనుల వేలంలో పాల్గొనేందుకు సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. శుక్రవారం సాయంత్రం సచివాలయంలో ఎమ్మెల్యే

వివరాలు 2లో..

## కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త..

### కిషన్ రెడ్డి కీలక ప్రకటన



- బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా
- కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా సౌకర్యం
- స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా ఉద్యోగులందరికీ డ్రెస్ కోడ్
- రెగ్యులర్ ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు
- సెప్టెంబర్ 17 నుంచి కొత్త ప్రయోజనాలు అమల్లోకి రానున్నాయి

వివరాలు 2లో..

## అది చిన్న విషయం కాదు..

- మొదటి పేజి తరువాయి

వాస్తవానికి, వాషింగ్టన్ మొదట భారత దిగుమతులపై 25 శాతం అదనపు సుంకాలు విధించింది. ఆ తర్వాత, ఢిల్లీ తన కొనుగోళ్లను మరింత పెంచడంతో ఆగస్టు 27 నుంచి ఆ సుంకాలను 50 శాతానికి రెట్టింపు చేసింది. ఈ చర్యతో భారత్‌లో అమెరికా వ్యతిరేక సెంటిమెంట్ పెరిగింది. వ్యవసాయ, డెయిరీ రంగాల్లో తమ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించేందుకు భారత్ నిరాకరించడంతో ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు ఇప్పటికే స్తంభించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ఏటా 190 బిలియన్ డాలర్లకు పైగా ఉంది.అయితే, కొన్ని వారాల దౌత్యపరమైన ఉద్రిక్తతల తర్వాత పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ట్రంప్ మాటల ద్వారా తెలుస్తోంది. భారత్‌తో వాణిజ్య అడ్డంకులను తొలగించేందుకు చర్చలు కొనసాగిస్తున్నామని, త్వరలోనే ప్రధాని నరేంద్ర మోదీతో తాను మాట్లాడతానని ట్రంప్ ఇటీవల వెల్లడించారు.ఇదే విషయంపై, భారత్‌కు అమెరికా రాయబారిగా నామినేట్ అయిన సెర్గియో గోర్ కూడా స్పందించారు. ఈ టారిఫ్‌ల వివాదాన్ని "ఒక చిన్న అవాంతరం"గా ఆయన అభివర్ణించారు. "మేము మా మిత్రులను భిన్నమైన ప్రమాణాలతో చూస్తాము. భారత్‌ను మా నుంచి దూరం కాకుండా, మా వైపునకు ఆకర్షించేందుకు నేను అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని ఆయన అన్నారు. ఇతర దేశాధినేతలపై తరచూ విమర్శలు చేసే ట్రంప్, ప్రధాని మోదీని వ్యక్తిగతంగా ఎప్పుడూ విమర్శించలేదని కూడా గోర్ గుర్తుచేశారు.

## కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా

- మొదటి పేజి తరువాయి

కూడా హాజరు కావాల్సి ఉంది. ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ తీసుకురానున్నట్లు తెలిపింది.

## మేం ఎవరిపైనా పెత్తనం చెలాయించట్లే..

హైదరాబాద్ లోని యాకుత్‌పురలో ఓ చిన్నారి మ్యాన్ హెూల్ లో పడిపోయిన సంగతి తెలిసిందే. వెనకే వస్తున్న తల్లి వేగంగా స్పందించడంతో చిన్నారికి ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాజాగా ఈ ఘటనపై హైడ్రా చీఫ్ రంగనాథ్ స్పందించారు.

మ్యాన్ హెూల్ మూత తెరిచి ఉంచడమే ప్రమాదానికి కారణమని, దీనికి బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే ఈ ఘటనపై ప్రాథమిక విచారణ చేపట్టామని తెలిపారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడని చెప్పారు.

**మ్యాన్ హెూల్ లో పడిన చిన్నారి..**

యాకుత్‌పుర పరిధి రెయిన్‌బజార్ డివిజన్ లోని మౌలాకా ఛిల్లా బస్తీలో గురువారం ఆరేళ్ల చిన్నారి మ్యాన్ హెూల్ లో పడిపోయింది. బుధవారం మధ్యాహ్నం పూడికతీత పనుల కోసం మ్యాన్ హెూల్ తెరిచిన బల్దియా సిబ్బంది.. ఆ తర్వాత మూసేయకుండానే వెళ్లిపోయారని స్థానిక బల్దియా సహాయ ఇంజినీరు నరేశ్ తెలిపారు. గురువారం ఉదయం స్కూలుకు వెళుతున్న ఓ చిన్నారి ఈ మ్యాన్ హెూల్ లో పడిపోయింది. ఆమె తల్లి, స్థానికులు చిన్నారిని గుంతలో నుంచి పైకి లాగారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## దక్షిణాది కుంభమేళాలా గోదావరి పుష్కరాలు

- మొదటి పేజి తరువాయి

చేసుకోవాలి. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌లతోపాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం ఉండే పనులు గుర్తించి, వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలి. పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలి.గోదావరి పుష్కరాల ముందస్తు సన్నద్ధతపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో శైలజా రామయ్యర్, కొండా సురేఖ తదితరులు

**ప్రధాన ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యం**

గోదావరి తీరంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమివ్వాలి. శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టాలి. రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహకంలోని ఆలయాలన్నింటినీ క్షేత్రస్థాయిలో సందర్శించి.. అవసరమైన అభివృద్ధి పనుల జాబితాను తయారు చేయాలి. మహాకుంభమేళా, వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు గోదావరి తీరం వెంట ఉన్న ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేసుకోవాలి" అని అధికారులను సీఎం ఆదేశించారు.

## ఇక బొగ్గు గనుల వేలంలో సింగరేణి

- మొదటి పేజి తరువాయి

విజయ రమణారావు, సింగరేణి సీఎండీ బలరాంతో కలసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. "గత భారత రాష్ట్ర సమితి పాలకులు ప్రైవేటు సంస్థలకు మేలు చేసేందుకే బొగ్గు గనుల వేలంలో సింగరేణి పాల్గొనకుండా అడ్డుకున్నారు. ప్రజలకు, సంస్థ కార్మికులకు భ్రమలు కల్పించి.. భావోద్వేగాలను రెచ్చగొట్టి తమకు కావాల్సిన వారికి మేలు చేసేందుకు సింగరేణిని వేలంలో పాల్గొనకుండా అడ్డుకుంది. మేం అధికారంలోకి వచ్చిన తరవాత వాస్తవాలపై అధ్యయనం చేస్తే.. గనుల వేలంలో సింగరేణి పాల్గొంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం పెరగడమే కాకుండా, కొత్త గనులు సంస్థకు దక్కుతాయని తేలింది. ఇకనుంచి వేలంలో గనులను కొనడానికి అనుమతిస్తున్నాం. ప్రస్తుత ఏడాది 72 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తున్న సింగరేణికి.. కొత్త గనులు రాకపోతే 2043-44 సంవత్సరానికి ఉత్పత్తి 31 మి.ట.కు పడిపోతుంది. దీనివల్ల అక్కడ పనిచేస్తున్న 70 వేల మంది కార్మికులు, ఉద్యోగుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. బొగ్గుకే పరిమితం కాకుండా కర్ణాటకలో బంగారం, రాగి నిక్షేపాల అన్వేషణ ప్రాజెక్టును ఇటీవల కేంద్రం నిర్వహించిన వేలంలో సింగరేణి దక్కించుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా కీలక ఖనిజాల తవ్వకాలను చేపట్టేందుకు గల అవకాశాలపై అధ్యయనానికి ఒక ఏజెన్సీని సంస్థ నియమించింది. ఏజెన్సీ నివేదిక వచ్చాక.. 'సింగరేణి గ్లోబల్' పేరుతో ఇతర దేశాల్లోనూ ఖనిజాల ఉత్పత్తికి సింగరేణి సిద్ధమవుతుంది" అని భట్టి చెప్పారు.

**సింగరేణిని బతికించుకోవడానికి మార్గం కనిపెట్టండి**

సింగరేణిని బతికించుకోవడానికి మార్గం కనిపెట్టాలని, కార్మికులకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిని బతికించుకోకపోతే భవిష్యత్తు తరాలకు ఏమీఇవ్వలేం అని, పది కాలాలపాటు కాపాడుకునేందుకు ఏం చేయాలో కార్మిక సంఘాలు ఆలోచించి చెప్పాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో సింగరేణి కార్మిక సంఘాలతో భట్టి మాట్లాడారు. "మారిన ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో ఎక్కడ తక్కువ ధరకు బొగ్గు లభిస్తే అక్కడ కొనుక్కునే అవకాశం ఏర్పడింది. ఈ నేపథ్యంలో సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు అమ్ముడుపోక మిగిలిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. అన్ని సంఘాలు సమావేశమై సింగరేణి భవిష్యత్తుపై నిర్ణయాలు తీసుకోవాలి. కార్మికులకు రోజులో సగం పూట సెలవు ప్రకటించి భోజనం పెట్టి వాస్తవాలను వివరించాలి" అని కోరారు.

**పన్నుల వసూళ్లపై పర్యవేక్షణ పెంచాలి**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను అందుకోవాలని, పన్నుల వసూళ్లపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలను అందుకునేందుకు వాణిజ్య పన్నులశాఖ కృషి చేయాలన్నారు. శుక్రవారం సచివాలయంలో వాణిజ్య పన్నులశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు."ఆదాయం తగ్గుతున్న ప్రాంతాలను గుర్తించాలని, సిబ్బంది పనితీరు, వ్యాపార లావాదేవీలను కేంద్ర కార్యాలయం నుంచి పరిశీలించాలి. ఇకనుంచి 15 రోజులకోసారి శాఖ ప్రగతిపై సమీక్ష చేపడతా. జీఎస్టీ ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించాలి. నిఘా వ్యవస్థను పక్కాగా ఏర్పాటు చేసుకోవాలి. ఆదాయం పెంపునకు అవసరమైన సంస్కరణలను అధ్యయనం చేసేందుకు శాఖలో అంతర్గతంగా కమిటీలు వేసి నివేదిక ఇవ్వాలి" అని భట్టి సూచించారు.

# కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త..

బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోల్ ఇండియాలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ప్రయోజనాలు కల్పిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఇందులో భాగంగా రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా కవరేజీతో పాటు, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కార్మికులు, అధికారులందరికీ ఒకేరకమైన డ్రెస్ కోడ్ ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు, విశ్వకర్మ పూజను పురస్కరించుకుని ఈ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఈ కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, కోల్ ఇండియాలోని రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా లభిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా వర్తిస్తుందని వివరించారు. దీంతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

ఉద్యోగులకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని బొగ్గు గనుల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. ఈ యూనిఫామ్‌లను కోల్ ఇండియా సంస్థే అందిస్తుందని, ఇది అధికారులకు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.

మోదీ ప్రభుత్వ హయాంలో బొగ్గు రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా ఒక బిలియన్ టన్నులు దాటిందని, దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ. 60,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని చెప్పారు. ప్రభుత్వం కేవలం బొగ్గుపైనే కాకుండా, కీలక ఖనిజాల అన్వేషణపై కూడా దృష్టి సారించిందని, ఇందుకోసం రూ. 32,000 కోట్లతో 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ప్రారంభించినట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో 74 శాతం విద్యుత్ థర్మల్ పవర్ నుంచే ఉత్పత్తి అవుతున్నందున, ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## బీసీల గురించి బీఆర్ఎస్ వాళ్లకు మాట్లాడే అర్హత లేదు

- మొదటి పేజి తరువాయి

భర్తీకి నోటిఫికేషన్లు ఇచ్చి పక్కనబెడుతూ వచ్చిందని, గ్రూప్%-%1 విషయంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. సోషల్? మీడియాను, వాళ్ల పేపర్లు, టీవీలను అడ్డం పెట్టుకొని అబద్ధాలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటి వరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని, వాళ్లు పదేండ్లలో 80 వేలు కూడా ఇవ్వలేదన్నారు. గతంలో బీఆర్ఎస్?లో చేరిన వాళ్ల గురించి కేటీఆర్? మాట్లాడాలని హితవు పలికారు. వాళ్ల పార్టీలోకొస్తే గొప్ప డీఎన్ఏనా అని ప్రశ్నించారు. అభివృద్ధి కోసమే బీఆర్ఎస్? ఎమ్మెల్యేలు కలిశారని పేర్కొన్నారు. 2014,2018 ఎన్నికల తరువాత కాంగ్రెస్?, టీడీపీ, సీపీఐ, బీఎస్పీ నుంచి 40 మంది ఎమ్మెల్యేలను, వందలాది మంది ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులను చేర్చుకున్నారని గుర్తు చేశారు.

## నేడు ప్రధాని మోదీ మణిపూర్ పర్యటన

రూ. 8,500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. వీటిలో చురాచంద్‌పూర్- రూ. 7,300 కోట్లు, ఇంఫాల్- రూ. 1,200 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా మరో రూ. 7,300 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. మణిపూర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీత్ కుమార్ గోయల్ ఈ వివరాలను వెల్లడించారు. ఢిల్లీ నుంచి ఉదయం 10 గంటల సమయంలో ప్రత్యేక విమానంలో మోదీ మణిపూర్ కు బయలుదేరుతారు. 11:30 గంటలకు చురాచంద్‌పూర్‌కు చేరుకుంటారు. అల్లర్లు, దాడుల ఘటనల్లో నష్టపోయిన బాధితులను పరామర్శిస్తారు. మృతుల కుటుంబీకులతో సమావేశమౌతారు. అనంతరం మౌలిక సదుపాయాల కల్పనక సంబంధించిన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. కొన్నింటిని ప్రారంభిస్తారు. స్టేట్ పీస్ గ్రౌండ్‌లో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్లాకు చేరుకుంటారు. అక్కడ కూడా బాధిత కుటుంబాలవారిని పరామర్శిస్తారు. అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. 2023లో హింసాత్మక ఘటనలతో అట్టుడికిపోయిన తర్వాత ప్రధాని మోదీ మణిపూర్ ను సందర్శించడం ఇదే మొదటిసారి. నాటి దాడుల్లో తీవ్రంగా నష్టపోయింది

ఈ చురాచాంద్ పూర్ జిల్లానే. కుకీలు మెజారిటీగా ఉన్న నగరం అది, నేరుగా అక్కడికి వెళ్లనున్నారు మోదీ. మణిపూర్ అల్లర్ల పై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారని, దీని పై మాట్లాడటానికి ఆయన ఎందుకు సంశయిస్తున్నారంటూ గతంలో పలుమార్లు ప్రతిపక్ష పార్టీల నాయకులు విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. మణిపూర్ ను ఎందుకు సందర్శించట్లేదనీ నిలదీసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా మోదీ ఆ రాష్ట్ర పర్యటన చేపట్టడం చర్చనీయాంశమైంది. ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టినట్టయింది.

## భారత ప్రధానిగా నాలుగోసారీ నరేంద్ర మోదీనే

-మొదటిపేజీ తరువాయి

పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధాని గా నాలుగోసారి కూడా మోదీ నే వస్తారు, రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది, ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీ లోని స్టేక్ హెూల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు, దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. 20-25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహా రావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నా అని చంద్రబాబు వెల్లడించారు. ఏ ఏడాదికి, ఆ ఏడాది ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపిన చంద్రబాబు. ఈ సంవత్సరం డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగామని చెప్పారు. 2028-29 నాటికి రూ.29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం, 2029-2034 నాటికి రూ.57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు ఉన్నాయి. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది అని చంద్రబాబు స్పష్టం చేశారు.2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985కి సాధిస్తామని చంద్రబాబు

ధీమా వ్యక్తం చేశారు. 2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ. 10,55,000 కి సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు, నిర్దిష్టమైన ఆలోచన తోనే ప్రణాళికలు వేశాం. మెగా డ్రీమ్స్ ఉండాలి, సంకల్పం ఉండాలి, అప్పుడు సాధ్యమే అని చంద్రబాబు అన్నారు. విజన్-2020 డాక్యుమెంట్ సాకారమయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్ల పై ఇంకా అనుమానాలు సరికాదని చంద్రబాబు అన్నారు. భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా చేయాల్సిన అవసరం ఉంటుంది. 'సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం, అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు ముఖ్యమే కానీ సమాజం గురించి కూడా ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు, విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు అని చంద్రబాబు అన్నారు.

## మోదీ తల్లి పై కాంగ్రెస్ వివాదాస్పద ఏఐ వీడియో.. బీజేపీ ఫైర్

-మొదటిపేజీ తరువాయి

కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఈ తరహా వీడియోను కాంగ్రెస్ విడుదల చేయడం వ్యక్తిగత దాడిగా బిజేపీ (బీజేపీ) నిప్పులు చెరిగింది. సాహబ్ కలలోకి అమ్మ వచ్చింది అనే శీర్షికతో బిహార్ కాంగ్రెస్ ఈ వీడియోను విడుదల చేసింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజల మనోభావాలను గాయపరచేందుకు ఉద్దేశించిన వీడియోగా బీజేపీ మండి పడింది. కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని, బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రజలే గుణపాఠం చెబుతారు: అసోం సీఎం ఈ పరిణామం పై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి తల్లిని కాంగ్రెస్ అవమానపరచడం గర్హనీయమని అన్నారు. ప్రధాని తల్లి అందరికీ తల్లి అని, ఆమెను అవమానపరిచిన కాంగ్రెస్‌కు బిహార్ ప్రజలు గట్టి గుణపాఠం చెబుతారని అన్నారు. రాజకీయాల్లో సరికొత్త దిగజారుడుగా కాంగ్రెస్ చర్యను బీజేపీ ఎంపీ రాధాకృష్ణ మోహన్ దాస్ పేర్కొన్నారు. ప్రధాని ఎప్పుడూ కుటుంబ జీవితాన్ని, రాజకీయాలను వేరుగా చూస్తారని, ప్రధాన మంత్రి తల్లిని ఇంతకు ముందు అవమానపరిచిన కాంగ్రెస్ ఇప్పుడు డీప్‌ఫేక్ టెక్నాలజీతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తోందని, ఇది తల్లులందరికీ అవమానకరమని అన్నారు. బిహార్ కాంగ్రెస్ ఏఐ వీడియో పై బీజేపీ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మండి పడ్డారు. ఈ వీడియోతో కాంగ్రెస్ పార్టీ అన్ని హద్దులు అతిక్రమించిందని అన్నారు. గాంధేయవాదానికి బదులు, గాలి మాటలకు కాంగ్రెస్ పరిమితమైందని అన్నారు. నారీ శక్తిని అవమానించడానికి కాంగ్రెస్ కంకణం కట్టుకుందా? అని బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ నిలదీశారు. కాంగ్రెస్ చర్య క్షమార్హం కాదన్నారు.

## మూడు రాజధానులపై వైసీపీ యూటర్న్..

-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు విషయంలో ప్రభుత్వ ప్రయత్నాల పై విమర్శలు కూడా చేశారు. అయితే ఇప్పుడు రాజధానుల విషయంలో వైసీపీ పూర్తిగా యూటర్న్ తీసుకుంది. ఈ మేరకు వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన ప్రకటన చేశారు. ఓ డిజిటల్ మీడియా కాంక్లేవ్ లో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర సమన్వయ కర్త సజ్జల రామకృష్ణా రెడ్డి రాజధాని పై కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి మూడు రాజధానులు ఆలోచన లేదని ఆయన తేల్చిచెప్పేశారు. జగన్ అమరావతి నుండే పరిపాలన సాగిస్తారని సజ్జల తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతుల ప్లాట్స్ అభివృద్ధి చేసి ఇస్తామని ప్రకటించారు. ఖర్చు తగ్గించి బ్రభుత్వం పై భారం తగ్గిస్తూ గుంటూరు-విజయవాడ మధ్య మహా నగర నిర్మాణానికి కృషి చేస్తామని సజ్జల ప్రకటించారు. 2019 లో ఏపీలో జరిగిన ఎన్నికల్లో అమరావతే రాజధాని అంటూ మద్దతిచ్చిన వైసీపీ. అధికారం లోకి వచ్చాక మాత్రం అమరావతి స్థానంలో మూడు రాజధానుల ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అభివృద్ధి వికేంద్రీకరణ కోసమంటూ మూడు రాజధానుల్ని తెరపైకి తెచ్చింది. దీంతో అమరావతి రైతులు కోర్టుల్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో మూడు రాజధానుల ప్రక్రియకు బ్రేక్ పడింది. ఆ తర్వాత అమరావతి విషయంలో రైతులతో పాటు స్థానికుల్ని టార్గెట్ చేస్తూ వచ్చిన వైసీపీ సర్కార్ 2024 ఎన్నికల్లో ఓటమి పాలైంది. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత మూడు రాజధానుల పేరెత్తకుండా జాగ్రత్తపడుతూ వస్తోంది. సరైన సమయంలో రాజధాని పై నిర్ణయం తీసుకుంటామంటూ వైసీపీ నేత బొత్స ఈ మధ్య ప్రకటించారు. అదే సమయంలో అమరావతి విషయంలో చంద్రబాబు సర్కార్ దుబారాను జగన్ పలుమార్లు ప్రశ్నించారు. విజయవాడ-గుంటూరు మధ్య రాజధాని కడితే సరిపోదా అని ప్రశ్నించారు. అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ నేత సజ్జల మూడు రాజధానుల ఆలోచన లేదని, జగన్ అమరావతి నుంచే పాలన చేస్తారంటూ చేసిన ప్రకటన చేసారు.

## వారంలోపు నివేదిక అందించాలి

-మొదటిపేజీ తరువాయి

ద్వారా రాష్ట్ర అధికారులకు వెంటనే అందే వ్యవస్థను శాఖపరంగా పటిష్టం చేయాలని ఆదేశించారు. మరణాలకు దారితీసిన కారణాలు, స్థానికుల నుంచి సేకరించిన రక్త నమూనాలు, వాటి ఫలితాల గురించి మంత్రికి ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండియన్, వైద్య విద్య డైరెక్టర్ రఘునందన్ వివరించారు. తురకపాలెంలో 1,501 మందికి 42 రకాల పరీక్షలు నిర్వహించామని అధికారులు చెప్పారు. 109 మంది జ్వర పీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించామని తెలిపారు. బ్లడ్ కల్చర్ పరీక్ష ద్వారా 4 శాతం మందిలో మెలియోడోసిస్ ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. మరణాలకు దారితీసిన కారణాల పై సిఫార్సులతో ఇచ్చే నివేదికలో అక్కడ పర్యటించిన వైద్య బృందాల అభిప్రాయాలు, చేసిన సిఫార్సులు ఉండాలని మంత్రి చెప్పారు. మరణాలకు సంబంధించిన కేస్ షీట్ల నిశిత పరిశీలనలో గమనించిన పూర్తి వివరాల్ని నివేదికలో పొందుపరచాలని తెలిపారు. తురకపాలెం మాదిరిగానే సమీపంలో ఉన్న కొత్తరెడ్డిపాలెం గ్రామస్తులకు కూడా పరీక్షలు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ పద్మావతి, గుంటూరు జిజిహెచ్ సూపరింటెండెంటు రమణ, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సందరచారి తదితరులు పాల్గన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన పిఏసిఎస్ చైర్మన్ గా అయిత రఘురాములు





సెప్టెంబర్ 12 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట : సహకార సంఘం నూతన అధ్యక్షులుగా అయిత రఘురాములు ఎన్నిక, చేగుంట ప్రాథమిక సహకార సంఘ నూతన అధ్యక్షుడిగా ఆయిత రఘురాములు బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయనతోపాటు ఆయన కార్యవర్గాన్ని సొసైటీ సీఈఓ సందీప్, శాలువాల తో సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని 990 మంది సభ్యులు ఉండగా రెండు కోట్ల 39 లక్షలు రుణాలు అందించడం జరిగిందని, నూతన సొసైటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని, రైతులకు ఎరువులు విత్తనాలు అందించేందుకు కూడా కృషి చేస్తానని ఆయన తెలిపారు, సొసైటీ ద్వారా 260 మందికి పంట రుణాలు, 13 మందికి ఎల్టి లోన్లు అందించామన్నారు, రుణాలను సకాలంలో చెల్లిస్తే మూడు శాతం వడ్డీ తగ్గిస్తామని ఆయన సూచించారు, దీర్ఘకాలికరణాలతోపాటు కమర్షియల్ లోన్లు కూడా ఇస్తామని రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ శశికాంత్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీమాన్, సొసైటీ సీఈఓ సందీప్, డైరెక్టర్లు సిద్ధిరాములు, కుమార్ రమేష్,రాములు, నరసమ్మబలరాం, సొసైటీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:చింతకాని మండలం రేపల్లెవాడ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సిఫారసు మేరకు.. నాగు బండి వెంకటనారాయణ కి.60000 సీఎం రిలీఫ్ అండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. మడిపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్.. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీను మదుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించిన మండల హౌసింగ్ ఏఈ సుప్రియ



సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య:ఈరోజు చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన చింతకాని మండల హౌసింగ్ ఏఈ సుప్రియ మరియు గ్రామ సెక్రెటరీ మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పగడాల రామకృష్ణ రాధాకృష్ణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ కోశాధికారి పంది మురళీకృష్ణ మరియు ఇతరులు లబ్ధిదారులు పాల్గొన్నారు ఇందులో భాగంగా హౌసింగ్ ఏఈ లబ్ధిదారులకు తగు సూచనలు చేసి ఇంటి నిర్మాణాలను తొందరగా నిర్మాణం చేసుకోవాల్సిందిగా సూచించారు

## పంచాయతీ సిబ్బందికి యూనిఫార్మ్ బహూకరణ.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య : చింతకాని మండల కేంద్రంలోని మాజీ నీటి సంఘం అధ్యక్షులు కిలారు జగన్మోహనరావు మండల కేంద్రంలోని పంచాయతీ సిబ్బందికి యునిఫార్మ్ బహూకరించి మాట్లాడారు.గ్రామాలలో పంచాయతీ సిబ్బంది చాలా కీలకంగా ఉంటారు అని,విధుల్లో పారిశుధ్యం ఎప్పటి కప్పుడు శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉంటారు అని ప్రజలు కూడా వర్ష కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని,వ్యాధుల పట్ల ప్రజలలను చైతన్య పరుస్తూ ప్రజలకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించాలని సిబ్బంది కి సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి





- పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి.
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వినతి పత్రం అందజేత
- వేతనాల పెంపుదల సమస్యల పరిష్కారానికి ఉపముఖ్యమంత్రి హామీ

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్) సెప్టెంబర్ 12 , ప్రజాభవన్ లో సింగరేణి వ్యాప్తంగా వచ్చిన వందలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు తమ యొక్క వేతనాలను పెంచాలని, లాభాల వాటా 20 వేలు చెల్లించాలని, అలాగే పెండింగ్ లో ఉన్న ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క కి వినతి పత్రం అందజేశారు . ఈ మేరకు వారిని ప్రజా భవన్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలనుండి వందలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు ఉదయం ప్రజాభవన్ కు చేరుకున్నారు. కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి , గుమ్మడి నరసయ్య ప్రజాభవన్ కి వచ్చి ప్రజావాణి ఇంచార్జి మాజీ మంత్రి చిన్నారెడ్డి తో కలిసి కాంటాక్ట్ కార్మికుల ప్రతినిధులను తీసుకొని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసి సమస్యలపై చర్చించడం జరిగింది.

సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు శ్రమతోనే లాభాలు వస్తున్నాయని అటువంటి కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సింగరేణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు 1285 రూపాయలు చెల్లిస్తుంటే సింగరేణిలో కేవలం రూ 541 మాత్రమే చెల్లిస్తున్నారని ఫలితంగా ఒక్కొక్క కాంట్రాక్ట్ కార్మికుడు రోజుకు 744/- రూపాయలు నెలకు 19 344 /- రూ పాయలవు నష్టపోతున్నారని మంత్రి కి తెలియజేశారు. ఇతర ప్రభుత్వ , ప్రైవేట్ రంగ పరిశ్రమలైన ఎన్టిపిసి, ఓఎన్జిసి , హెచ్ పి సి ఎల్ , ఐ ఒసిఎల్ , ఏపీఎండిసి స్టీల్ ఐటిసి సిమెంటు తదితర పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల జిఒ కు అదనంగా మూడు వేల నుండి 5000 రూపాయలు చెల్లిస్తున్నారని కానీ సింగరేణిలో ఒక్క రూపాయి కూడా చెల్లించడం లేదని, సెలవులు వైద్య సదుపాయం, ప్రమాద ఎక్స్ గ్రేసియా తదితర చట్టబద్ధ సౌకర్యాలు కూడా అమలు చేయడం లేదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కనీస వేతన జీఒల విడుదలలో కూడా జాప్యం జరుగుతున్నదని ఫలితంగా కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలు పెరగడం లేదని వారు తెలియజేశారు. ఇతర ప్రభుత్వ పరిశ్రమంలో చెల్లిస్తున్న విధంగా సింగరేణిలో కూడా జీవో కు అదనంగా వేతనాలను చెల్లించాలని దీని మూలంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒక రూపాయి కూడా భారం పడదని వారు తెలియజేశారు. సింగరేణి సాధిస్తున్న లాభాలను కాంట్రాక్ట్ కార్మికులకు శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగానే 20 వేలు లాభాల వాటా చెల్లించాలని వారు కోరారు. గతంలో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చినటువంటి సెలవులు ఈఎస్ఐ, క్యాటగిరి ఆధారంగా వేతనాలు తదితర సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తెలియజేశారు.

కార్మికుల వినతి పై స్పందించిన ఉప ముఖ్యమంత్రి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క శ్రమ ఉన్నదని దానికి అనుగుణంగా వారి యొక్క వేతనాలు పెంచేందుకు,లాభాల వాటా పెంచెందుకు, ఇతర అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీనికొసం అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను పిలిచి యాజమాన్యం సమక్షంలో చర్చలు జరుపుతానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి జేఏసీ నాయకత్వం సింగరేణి సి %డ% ఎండి ఎన్ బలరాం నాయక్ మరియు కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకట స్వామి ని కలిసి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు కనీస వేతనాలు జి.ఒల పై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి స్పందిస్తూ త్వరలోనే రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలను పెంచుతామని. రాష్ట్ర ప్రభుత్వం పెంచాల్సిన వేతనాలను పెంచిన అనంతరం సింగరేణిలో అదనంగా చెల్లించాల్సిన వేతనాల గురించి చర్చిస్తామని. మిగతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సింగరేణి సి %డ% ఎండి బలరాం నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గైడెన్స్ అనుగుణంగా వేతనాలు అమలు చేస్తామని మిగతా సమస్యలైన ఈఎస్ఐ అమలు, పెయిడ్ హాలిడేస్ , 15 లక్షల నష్టపరిహారం కేటగిరి ఆదారంగా వేతనాలు చెల్లించడం తదితర అంశాలను త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

కనీస వేతనాలు సలహా మండల చైర్మన్ ఐన్ టి యు సి నాయకులు జనక్ ప్రసాద్ గారు కా కార్మికులకు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ కనీస వేతనాల బోర్డులో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపామని జీవోలు వచ్చేంతవరకు ప్రభుత్వంపై జిఒశకుళ అదనంగా వేతనాలు పెట్టించేందుకు యాజమాన్యంపై ఒత్తిడి తెస్తానని, జేఏసీ పోరాటాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, భూపాల్ టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యంలు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు అండగా ఉంటామని తెలియజేశారు. మంత్రులు, సి ఎండి కాంటాక్ట్ కార్మికుల సమస్యలపై స్పందించిన హామీలు ఇచ్చినందుకు సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వారికి ధన్యవాదాలు తెలియజేశరు. ఇచ్చిన హామీలను అమలు చేయని , పక్షంలో హామీల అమలు కోసం భవిష్యత్ పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు బి మధు , యాకూబ్ షా వలి ,కరుణాకర్ ,యాకయ్య , బాబు ,మల్లెల రామనాథం ,రామ్ సింగ్, భూక్యా రమేష్ , వేల్పుల కుమారస్వామి, అరవింద్, మహేందర్, ఒదేలు, రాజశేఖర్ , అరవింద్ , స్వామి , క్రాంతి, శరత్, రఘు, సాజిద్, అనిల్ , విజయ్, మధుసూదన్ రెడ్డి , సమ్మన్న , తిరుపతమ్మ , లక్ష్మి సారయ్య, సక్రం , రాజేష్, క్రాంతి, రాజేందర్ , రవి , రమేష్, నాగేశ్వరరావు, శ్రీను తదితరులు నాయకత్వం వహించారు

## బాల్య వివాహాలు అన్ని దేవాలయాల్లో నిషేధించాలని ప్రపంచవ్యాప్త ప్రతిజ్ఞ




సీ కే న్యూస్ ప్రతినిది సెప్టెంబర్ 12 : యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన కొరకై ప్రపంచవ్యాప్తంగా చేపడుతున్న బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమం పెద్దమ్మ తల్లి టెంపుల్ పాల్వంచనందు అధికారులు మరియు పూజారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ చేతుల మీదుగా రూపొందించిన హెచ్చరిక బోర్డ్ ఆలయ ప్రాంగణంలో అందరికీ కనిపించేలాగా పెట్టడం జరిగింది. బాల్యవివాహాలను రూపుమాపడానికి ప్రభుత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తున్న ఎయిడ్ సంస్థ 12, 13, 14 తారీకులలో అన్ని దేవాలయాలు చర్చిలు, మసీదులలో బాల్యవివాహాల మీద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని పురోహితులకు ఆలయ సిబ్బందికి అవగాహన కల్పించారు.

చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందని,ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేసి తెలపాల జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞ లు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని,బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే లక్ష్యం.

ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, మండల సోషల్ మొబలైజర్స్ జ్యోతి, మౌనిక, మాన్సింగ్, మోహన్ మరియు ఆలయ సిబ్బంది పూజారులు పాల్గొన్నారు

## పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్ళకు ఏర్పాట్లు....

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి
- తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు
- సిసిఐచే పత్తి కొనుగోళ్లపై అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-12:పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో 2025-26 పత్తి సీజన్ లో సిసిఐ చే పత్తి కొనుగోలుపై అధికారులతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి రైతులకు పత్తి అమ్మకం లో ఇబ్బందులు లేకుండా, మద్దతు ధర కు కొనుగోలు చేయాలన్నారు. ఖమ్మం జిల్లాలో 2025-26 సీజన్ లో 2 లక్షల 25 వేల 613 ఎకరాల్లో పత్తి పంట వేశారన్నారు. ఇందులో 27 లక్షల 7 వేల 356 క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉందన్నారు. 5 సిసిఐ కేంద్రాలు, 9 జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు కు ప్రతిపాదించినట్లు తెలిపారు. నిబంధనల మేరకు పత్తి కొనుగోళ్లు చేయాలన్నారు. రైతులు కనీస మద్దతు ధర పొందడానికి ఆధార్ తప్పనిసరి అని అదనపు కలెక్టర్ అన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో రైతులు నమోదవ్వాలన్నారు. మద్దతు ధర, తేమ శాతం, కొనుగోళ్లపై విస్తృత ప్రచారం చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, చైతన్యపరచాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సజావుగా పత్తి కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, ఆర్టిఓ వెంకట రమణ, సిసిఐ జిల్లా ఇంచార్జ అవినాష్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి, విద్యుత్ శాఖ డిఇ రామారావు, మార్కెట్ కార్యదర్శులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని మృతి



మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 12 ( సీ కే న్యూస్) లక్షెట్టిపేట మండలం ఎల్లారం గ్రామానికి చెందిన రెఖేంధర్ రవి అనే 45సంవత్సరాల లారీ డ్రైవర్ ఈనెల 9వ 5తారీకున ఇంట్లో ఉరి వేసుకొని చికిత్స పొందుతూ మృతి నిన్న రాత్రి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతుడు గత ఆరు సంవత్సరాల క్రితం ఒక లారీ ఫైనాన్స్ లో కొన్నాడు. ఇతనితో పాటి మృతుని బంధువు అయిన వావిలాల జీవన్ అనే అతను కూడా ఒక లారీ కొనడం జరిగింది. మృతుడు తన లారీ ఫైనాన్స్ మొత్తం కట్టి ఇటీవల డబ్బులు అవసరం ఉండి వేరే వాళ్లకు అమ్ముకున్నాడు. జీవన్ కొడుకు వావిలాల రాజు తను తీసుకున్న ఫైనాన్స్ సరిగా కట్టడం లేదు. అందుకు ఫైనాన్స్ వాళ్ళు మృతుడు రవికి తన లారీ క్లియరెన్స్ ఇవ్వమంటే రాజు బండికి జమానాథ్ ఉన్నవాని అట్టి డబ్బులు కట్టిస్తే క్లాయరెన్స్ ఇస్తామని ఫైనాన్స్ వాళ్ళు చెప్పడంతో మృతుడు రవి రాజును డబ్బులు కట్టాలని ఇంటికి వెళ్లి అడిగితే రాజు కోపంతో మృతుని డబ్బులు కట్టను ఎం చేసుకుంటావో చేసుకో చస్తే చావు అని చెప్పడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని కొడుకు రెఖేంధర్ రాజశేఖర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుంది.

ఇట్లు
గోపతి సురేష్
ఎస్సై.ల

# సీతారాం ఏచూరి మార్క్సిస్టు మహా మేధావి

- ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టం..
- సిర్పంగి స్వామి
- సిపిఎం మండల కార్యదర్శి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావని ఆయన మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారులి

శుక్రవారం రోజున సిపిఎం వలిగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సీతారాం ఏచూరి గారి ప్రథమ వర్ధంతి గర్దాసు నరసింహ అధ్యక్షతన జరిగింది

ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

అనంతరం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ సీతారాం ఏచూరి గొప్ప మార్క్సిస్టు మహా మేధావని ఆయన మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు యూపీఏ మొదటి ప్రభుత్వంలో అనేక చట్టాలను సాధించడంలో వాటిని రూపకల్పన చేయడంలో క్రియాశీలకంగా పనిచేసిన మేధావన్నారు ఉపాధి హామీ చట్టం అటవీ హక్కుల చట్టం సమాచార హక్కు చట్టం లాంటి చట్టాలను ప్రజలకు అందించాలని దృఢ సంకల్పంతో పనిచేసిన నాయకుడన్నారు గత 40 సంవత్సరాల నుండి దేశ రాజకీయాల్లో విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని యువజన,కార్మిక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని దేశం ఒక సామాజిక వేత్తను కోల్పోయిందని అన్నారు

రాజ్యసభ సభ్యులుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని ఆయన ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమవుతామని అన్నారు

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, నాయకులు దొడ్డి బిక్షపతి,సిర్పంగి శ్రీరాములు,రాధారపు మల్లేశం,వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,కర్నాటి మత్స్యారాణి,భూమి బాలశంకర్,రుద్రపల్లి రామలింగం,బొడ్డు శంకర్, పెద్ద బోయిన భీమరాజు, రేపాక ముత్యాలు,కందుల మత్స్యగిరి, కోరగొని మహేష్,వేముల నాగరాజు,బుగ్గ ఉదయ్, శోభ,జయమ్మ,తదితరులు పాల్గొన్నారు

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-12:**త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి, నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, పడ్డ నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైయినేజి వ్యవస్థ ఉండాలన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజేపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఎస్. నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పి పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# దశదినకర్మ కి విచ్చేసి నివాళు లర్పించిన బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సి.ఎన్.రెడ్డి



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామ వాసి అయిన బండారు నరసింహారెడ్డి మహిపాల్ రెడ్డి తల్లిగారీ దశ దినకర్మ కి విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు %జ చీ% రెడ్డి మాజీ ఎంపీపీ ఛీట్టేడి జనార్దన్ రెడ్డి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎల్లంపల్లి రంగయ్య కి పలువురు నివాళులు .

**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య** :మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి రంగయ్య పార్టీవ దేహానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్, కన్నెబోయిన సీతారామయ్య, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేలు కుంట్ల శ్రీనివాసరావు,

మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, అంబటి వెంకటి, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య ,ఎల్లంపల్లి అప్పారావు ,సిపిఎం నాయకులు తుళ్లూరి రమేష్, ఆలస్యం రవి ,తోటకూరి వెంకట నరసయ్య, రౌతు అప్పారావు,అంబటి లచ్చయ్య, బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరరావు,సీనియర్ జర్నలిస్ట్ నన్నకఅప్పారావు,నెల్లూరి



రమేష్, సిపిఐ నాయకులు గుడిపూడి మాధవరావు,ఆదర్శ పాఠశాల కరస్పాండెంట్ బోడిపూడి కిరణ్,గ్రామ పెద్దలు జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, ఎల్లంపల్లి సీతారామయ్య, నంద్యాల పుల్లయ్య , తదితరులు నివాళులర్పించారు

# పెబ్బేరు నమస్తే తెలంగాణ విలేకరి నారాయణదాసు శ్రీనివాసులును సన్మానించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...



**పెబ్బేరు మున్సిపాలిటీ సెప్టెంబర్ /14 (సి కే న్యూస్)** పెబ్బేరు పట్టణానికి చెందిన సీనియర్ పత్రికేయ శ్రీనివాస్ కి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు....

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు రామన్ గౌడ్, ఆంజనేయులు,నర్సింహా నాయుడు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, రవీందర్, మహేశ్వర రెడ్డి, నాయకులు యుగంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రాంరెడ్డి, రాము, లక్ష్మణ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి



**సెప్టెంబర్ 12 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి లి

నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సుమారు 5000 ఎకరాల పంటను రైతులు తీరంగ నష్టపోయారని మరియు సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా ఆ పరిసర ప్రాంతాల రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారికి వెంటనే ప్రభుత్వం ప్రతి పంటకు ప్రతి ఎకరానికి 15,000 రూపాయల పంట నష్టపరియారాన్ని చెల్లించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య వినతిపత్రం అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...

నారాయణఖేడ్ నియోజకవర్గం లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు వరి, పత్తి పెసరు మినుము సోయా తదితర పంటలు సాగు చేసి ఈ వర్షానికి నీట మునిగి రైతులు అప్పుల పాలు అవుతున్నారని వారిని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే గారితో పాటు కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సీనియర్ నాయకులు నారాయణ తదితరులు ఉన్నారు.

# బాలుర ఆనంద నిలయం తనిఖీ చేసిన జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారిణి.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి,( సాయి కౌశిక్), సెప్టెంబర్ 12,**

భద్రాచలం పట్టణంలో గల సాంఘిక సంక్షేమ బాలుర ఆనంద నిలయం ని జిల్లా షెడ్యూల్ కులం అభివృద్ధి అధికారిణి శ్రీలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పిల్లలకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పిల్లల విశ్రాంత గదులు, స్టోర్ రూము, కిచెన్, డైనింగ్ హాల్ బాత్రూంలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని వసతి గృహ సంక్షేమ అధికారికి సూచించారు. తనిఖీలో భాగంగా అన్ని రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖి లో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కొప్పుల హనుమంతరావు, వసతి గృహ సంక్షేమ అధికారి ప్రసాదరావు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# ముదిగొండ తహసిల్దార్ సునీత ఎలిశబెత్ కి ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



**సీ కే న్యూస్ చింతకాని ప్రతినిధి .జి పిచ్చయ్య:**ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే ముదిగొండ మండలం గంగాపురం, చింతకాని మండలం చిన్నమండవ శివారు ప్రాంతంలో పట్టా భూమి లో ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతి లేకుండా పట్టా భూములలో అక్రమంగా ఇసుక త్రవ్వకాలు జరుగుతున్న వారిపై అక్రమ వసూలు చేస్తున్న పట్టా పాస్ బుక్ వ్యక్తులపై మరియు ప్రభుత్వానికి చెందిన మున్నేరు పారివాహ ప్రాంతాన్ని ఆక్రమించుకున్న పట్టా దారులపై చర్యలు తీసుకోవాలని ముదిగొండ చింతకాని మండల ఎమ్మార్పీఎస్ కమిటి ముదిగొండ తాసిల్దార్ సునీత ఎలిశబెత్ కి వినతి పత్రం అందజేశారు చేశారు.... ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కూపన్ లు 200 రూపాయలకి మంజూరు చేస్తుంటే ఇదే అదునుగా భావించి ఒక్కొక్క ట్రాక్టర్ కి ?1000 వసూలు చేస్తున్నారు , ఇలా ప్రతిరోజు మూడు లక్షల ఆదాయాన్ని దుర్నియోగం చేస్తున్నరు, అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సీన్ రేజి చార్జిలు వసూలు చేయడం వలన అధిక భారం పేదవాళ్లుకి భారం పడుతుంది.. ఈ ఇసుక అక్రమ వసూలు ఆపాలని, పంట పొలానికి కాకుండా మున్నేరులో ఇచ్చినటువంటి పట్టా పాస్ పుస్తకాలను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ డిమాండ్ చేసింది.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొలికపొంగు వెంకటరావు, గూడూరు వీరాస్వామి, వీరభద్రం, చింతకాని మండల అధ్యక్షులు చిర్ర ఉపేందర్, గుండ్ల రాంబాబు, పగిడిపల్లి రవీంద్ర బాబు,జొన్నలగడ్డ పుల్లరావు మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు..

# గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ...

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**వాతావరణం మార్పు వలన మరియు వర్షాలు కురుస్తున్నందున గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలకు వారి ఆరోగ్య పరిరక్షణతో పాటు మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా రూరల్ లోని గోల్లగూడెం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని పరిసరాలు మరియు వంటగది సామాన్లు నిలువ చేసే స్టోర్ రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్ పరిశీలించి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారము సమయానుకూలంగా ఆహార పదార్థాలు అందిస్తున్నది లేనిది విద్యార్థీనీలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు చదువుతోపాటు మంచి పౌష్టికరమైన ఆహారం అందించాలని, వర్షాకాలం నడుస్తున్నందున పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని రాత్రిపూట విద్యార్థినిలు ఎవరు బయటకు రాకూడదని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరించవచ్చని అందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎం కు ఆదేశించారు.ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్యరీత్యా ప్రత్యేక వైద్య పరీక్షలు చేయడానికి ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఏఎన్ఎం లకు సరఫరా చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి విద్యార్థినిలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని, ప్రతిరోజు విద్యార్థినిల యొక్క ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఏఎన్ఎం కి సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి డైలీ వేజ్ వర్కర్లు ఈరోజు నుంచి సమ్మెలో పాల్గొంటున్నందున విద్యార్థినిలకు సమయానుకూలంగా వంట చేసి పెట్టడానికి కొత్తవారిని తాత్కాలికంగా నియమించుకోవాలని, అలాగే 33 మంది విద్యార్థినిలు పాఠశాలకు గైర్హాజరైనందున వెంటనే వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాలకు వచ్చేలా చూడాలని అన్నారు. విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోని వారి చదువుకు భంగం కలగకుండా చూడాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించాలని, వంట చేసిన తర్వాత విద్యార్థినిలకు సరఫరా చేసేముందు హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు తిన్న తర్వాతనే వారికి వడ్డించాలని అన్నారు. అనంతరం పదవ తరగతి పిల్లలకు బోధిస్తున్న పాఠ్యాంశాలను పరిశీలించి, ఏడవ తరగతి విద్యార్థినిలతో ఉద్దీపకం వర్క్ బుక్ టూ సంబంధించిన అంశాలను బోర్డుపై వ్రాయించి వాటి వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామరావు, వార్డెన్ రామకుమారి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌సిసి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,** ఎన్ సి సి శిక్షణతో దేశభక్తి, క్రమశిక్షణతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మణుగూరు మిట్ట గూడెం లోని తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్ సి సి క్యాంపు ను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న ఎన్‌సిసి క్యాడెట్లతో మాట్లాడుతూ, దేశభక్తి, క్రమశిక్షణ, నిబద్ధత వంటి విలువలను జీవితంలో అలవర్చుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఎన్‌సిసి శిక్షణ ద్వారా క్యాడెట్లు సమాజానికి ఆదర్శప్రాయులుగా ఎదిగి, దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు జిజ్ఞాస, విమర్శనాత్మక ఆలోచన, సహకారం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ప్రతి విద్యార్థిలో పెంపొందితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలబడగలరని తెలిపారు. ఎన్‌సిసి ద్వారా లభించే అవకాశాలను ప్రతి క్యాడెట్ వినియోగించుకోవాలని , ఈ శిక్షణ ద్వారా సివిల్ సర్వీసులు, రక్షణ రంగం, ఇతర పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి దోహదం అవుతుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె. భద్ర, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ నవీన్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రవి బండారుపల్లి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్పోరేట్ ఏరియా డబ్ల్యు పిఎస్, జిఎ ఆధ్వర్యంలో డిపార్ట్మెంటల్ క్రీడలు ప్రారంభం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**కార్పోరేట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సర వార్షిక క్రీడలను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవ రావు అధ్యక్షునిగా ముఖ్య అతిథిగా జిఎం (పర్సనల్) ఈఈ సెల్ ఏ.జే.మురళీధర రావు హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ క్రీడాకారుల కోసం సుశిక్షితులైన కోచ్ లతో కోచింగ్ క్యాంప్ లను నిర్వహిస్తు క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, ఇందులో మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉద్యోగులు తమ తమ పనులను నిర్వహిస్తూనే క్రీడలలో ఆసక్తి చూపడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.ఈ క్రీడలలో సీనియర్ క్రీడాకారులతో పాటు యువ ఉద్యోగులు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో మన సంస్థ మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఇటీవల సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగుల సంఖ్య కూడా పెరిగిన నేపథ్యం లో యువ ఉధ్యోగులతో పాటు మహిళా ఉద్యోగులు కూడా పాల్గొనేలా చూడాలని తద్వారా మహిళలు వారు కుటుంబ బాధ్యతలతో పాటు క్రీడలను కూడా వారి దైనందిన జీవితం లో ఒక భాగం చేసుకుంటారని తెలిపారు.ఇందులో భాగంగా మొదటి ఆట గా ఫుట్ బాల్ మ్యాచ్ ను హెడ్డాఫీస్ వర్సెస్ ఎస్%ఒ%పిసి డిపార్ట్ మెంట్ గ్రూప్ మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిఎం (పర్సనల్) ఈఈ సెల్ ఏ.జే.మురళీధర రావు, డిజిఎం (పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవ రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వేంకటా చారి, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు , డివై.పిఎం %ఒ% హనరరీ సెక్రటరీ కే.సునీల్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ కే.ఉదయ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ పి.నితిన్ కుమార్, ఫుట్ బాల్ కెప్టెన్ పి.నాగి రెడ్డి, వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సాయిబాబా వారి స్వర్ణ సింహాసనమునకు 50 వేల రూపాయలు విరాళం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 12,** జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి ఆలయానికి 51,116/- విరాళం అందినది.భద్రాచలం లో ఉంటున్న యాటకాని సత్యవతి బాబా వారికి చేయించ తలపెట్టిన స్వర్ణ సింహాసనమునకు బంగారు పూతతో విరాళంను ఆలయ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావుకు అందించారు. అర్చకులు గోత్రనామాలతో అర్చన జరిపి ఆశీర్వచనం చేశారు. కోశాధికారి దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు....



# విద్యార్థుల కడుపు నింపే కార్మికులను పస్తులుంచటం సరైనది కాదు......!

- కార్మికులకు రావలసిన పది నెలల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి......
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్....!
- గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల నిర్వాదిక సమ్మె ప్రారంభం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,** గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో విద్యను అభ్యసించే విద్యార్థిని విద్యార్థుల కడుపు నింపే ఔట్సోర్సింగ్ కార్మికుల పై అధికారులు వివక్షత చూపుతూ 10 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా కార్మికుల కుటుంబాలను పస్తులు ఉంచటం సరైనది కాదని పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని అంతే కాకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిర్వాదిక సమ్మెను ఏజే రమేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షతన జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో నూతనంగా విడుదల చేసిన క్యాటరింగ్ జీవోని వెంటనే రద్దు చేయాలని కార్మిక చట్టం ప్రకారం ప్రతి కార్మికుడికి 15,600 కనీస వేతనాన్ని అమలు చేయాలని ఏజే రమేష్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా కార్మికులకు డ్రెస్ కోడ్ యూనిఫామ్ ఈఎస్ఐ ఈపీఎఫ్ ప్రమాద బీమా సదుపాయాలను సైతం కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దినెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులు ఇచ్చిన మాటను విస్మరించిందని వెంటనే వాటిని అమలు చేయాలని కోరారు. ఔట్సోర్సింగ్ లో పనిచేసే కార్మికుడు మృతి చెందితే తన కుటుంబం మొత్తం వీధిన పడుతుందని అటువంటి పరిస్థితి రాకుండా వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వ నిర్వర్తించేంతవరకు సమ్మెను విరమించేది లేదని ఏజే రమేష్ స్పష్టం చేశారు. తాము చేస్తున్న సమ్మె వల్ల విద్యార్థులకు కొంతమేర అసౌకర్యం కలిగే మాట వస్సమేనని అయినప్పటికీ గతి లేని పరిస్థితులలో నిర్వాదిక సమ్మెకు దిగాల్సి వచ్చిందని అన్నారు. గడిచిన 10 నెలలుగా ఐటిడిఏ అధికారుల నుండి జిల్లా కలెక్టర్ వరకు విన్నపాలు వినతులు అందించామని ప్రజా ప్రతినిధులకు కలిసి తమ గోడును వెల్లబోసుకుందామని ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సైతం కలిసి చర్చలు జరిపిన ఫలితం లేదని ఏజే రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ఆ శాఖ మంత్రి సైతం నిస్సాహితను ప్రకటించిన నేపథ్యంలో తప్పని పరిస్థితులలో కార్మికులు నిర్వాదిక సమ్మెకు దిగారని కచ్చితంగా ప్రభుత్వం కార్మికుల బాధలను అర్థం చేసుకొని వారి న్యాయమైన కోరికలను తీర్చాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మొదటిరోజు సమ్మె శిబిరంలో డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ హీరోలాల్ డైలీ వేజ్ నాయకులు వి రామారావు కె కుమారి కే సుబ్బయ్య నాగమణి చిన్నక్క విజయలక్ష్మి ఎం మోహన్ ఎన్ కె లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొనగా ఈ సమ్మె శిబిరానికి సిఐటియు నాయకులు గడ్డం స్వామి కొలగని రమేష్ పారిల్లి సంతోష్ కుమార్ తమ సంఘీభావాన్ని తెలిపారు

# ఇకపై జరిగే బొగ్గు గనులు, ఇతర ఖనిజ గనుల వేలంపాటలో సింగరేణి పాల్గొంటుంది.

- వేలంపాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం.
- వేలం పాటలో సింగరేణి బొగ్గుగనులు పొందితే సింగరేణికి, రాష్ట్రానికి కూడా లాభదాయకమే.
- సింగరేణి గ్లోబల్ పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం.
- వ్యాపార విస్తరణలో భాగంగా బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు సింగరేణి కి దక్కిన లైసెన్సు
- గ్రీన్ ఎనర్జీ దిశగా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు.
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**"ఇప్పటివరకు వేలంపాటలో పాల్గొనలేక పోవడం వల్ల సింగరేణి రెండు పెద్ద బొగ్గు బ్లాకులతో పాటు 60 వేల కోట్ల రూపాయాల రెవెన్యూ కోల్పోయింది. సింగరేణి వేలం పాటలో బ్లాకులు పొందాలని, అందుకు అనుమతించాలని కార్మిక సంఘాలు, సింగరేణి బోర్డు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. సింగరేణి సంస్థలో పనిచేసే 40,000 మంది కార్మికుల, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్తు, సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని నిర్ణయించామని" రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.

సింగరేణి సంస్థ లో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల భవిష్యత్తు, సంస్థ మనుగడను, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై కేంద్ర బొగ్గు శాఖ నిర్వహించే బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని, కొత్త బ్లాకులు సాధించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖామాత్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. హైదరాబాద్ లోని డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకటన చేశారు.

గతంలో సింగరేణి ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు మొత్తం సింగరేణికి సొంతమై ఉండేవని, కానీ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని బొగ్గు బ్లాకుల ను వేలంపాట మార్గం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు కేటాయించడం ప్రారంభించిందని అయితే పలు రకాల భ్రమలు, అపోహలు, భావోద్వేగాల కారణంగా సింగరేణిని ఈ వేలంపాటలో పాల్గొనకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ వేలంపాట లో పాల్గొనకుండా ఉన్నందువల్ల సింగరేణి గనుల పక్కనే ఉన్న రెండు పెద్ద బ్లాకులు సత్తుపల్లి, కోయగూడెం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని, తద్వారా సింగరేణికి రూ. 60 వేల కోట్ల రెవెన్యూ ను, రూ. 15 వేల కోట్ల లాభాలను కోల్పోయింది అన్నారు. ఇది చాలా ఘోర తప్పిదమని ఆయన విమర్శించారు. వేలంలో సింగరేణి పాల్గొనకపోతే అది ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చుతుందని చెప్పారు. వేలంలో ప్రైవేట్ వ్యక్తులకు బ్లాక్ లు దక్కినా రాష్ట్రానికి రాయల్టీ వస్తుందని, అదే సింగరేణి వేలంలో గనులు దక్కించుకుంటే 40 వేల మంది ఉద్యోగులు, 30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్ కు బాటలు వేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కి మనుగడ ఉంటుందన్నారు. వేలంలో కేంద్రానికి వచ్చే ఆదాయం ఉండదన్నారు.

దేశంలోని ఇతర రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వ సంస్థలు బొగ్గు వేలంపాటలో పాల్గొని బ్లాకులు సాధిస్తున్నప్పుడు సింగరేణి కూడా పాల్గొంటే తప్పేమిటి? అన్నారు. పైగా వేలంలో బ్లాకులు పొందినందువల్ల సింగరేణి సంస్థకు అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపం లో లాభం చేకూరనుందని అలాగే టాక్స్ ల రూపంలో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది అన్నారు .

సింగరేణిలో ప్రస్తుతం 38 గనులు ఉన్నాయని కానీ ఈ గనులలో బొగ్గు నిల్వలు తరిగిపోతూ ఉండటం వల్ల మరో ఐదేళ్లలో పది గనులు మూతపడనున్నాయని, తద్వారా ఎనిమిది వేల మంది ఉద్యోగులు అవసరానికి మించి ఉంటారన్నారు. వారి ఉద్యోగ భద్రత కోసం కొత్త గనులు అవసరమన్నారు. ప్రస్తుతం సింగరేణి 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తోందని కొత్త బ్లాకులు రానట్లయితే ఈ ఉత్పత్తి సగానికి పైగా పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి సింగరేణి సంస్థ పై ఆధారపడి ఉన్న 40 వేల మంది కార్మికులు, పరోక్షంగా ఆధారపడి ఉన్న 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలన్న ఉద్దేశంతో ఇకపై జరిగే ఏ వేలంపాటలో అయినా సరే సింగరేణి సంస్థ పాల్గొనే విధంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

"సింగరేణి గ్లోబల్ " పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగలోకి ప్రవేశం కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాక సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్తు, గ్రీన్ ఎనర్జీ రంగాలలో కూడా ప్రవేశిస్తుందని భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేరిట సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ల ఏర్పాటులో ముందుకు సాగుతోందన్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీని కూడా నియమించుకుందన్నారు.

నేడు దేశీయంగా కీలక ఖనిజాల కు ఎంతో డిమాండ్ ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం రంగం సిద్ధం చేసిందన్నారు. ప్రపంచంలో ఎక్కడెక్కడ కీలక ఖనిజాల ఉత్పత్తికి అవకాశం ఉందో పరిశీలించడం కోసం సింగరేణి సంస్థ ఒక ఏజెన్సీని కూడా నియమించు కుందని, ఆ ఏజెన్సీ ఇచ్చే లాభదాయక సూచనలను పరిగణనలోకి తీసుకొని "సింగరేణి గ్లోబల్" పేరుతో ప్రపంచంలోని పలు దేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తిని సింగరేణి సంస్థ ప్రారంభించనుందని పేర్కొన్నారు.

కర్ణాటక రాష్ట్రంలో బంగారం రాగి అన్వేషణ కు సింగరేణి

సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఇటీవల జరిగిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు లోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి అన్వేషణకు 37.75% రాయల్టీతో లైసెన్సు సాధించిందని అన్వేషణ పనులు త్వరలో ప్రారంభిస్తుందన్నారు. అన్వేషణ తర్వాత ఆ ప్రాంతంలో ఎవరు ఆ గనులను చేపట్టిన సరే ఆ గనుల పూర్తి కాలం వరకు 37.75 రాయల్టీని సింగరేణికి చెల్లిస్తూ ఉంటారని, ఇది సింగరేణి కి ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు

కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణి ప్రస్తుత గనులు, బొగ్గు ఉత్పత్తి, ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సింగరేణి సంస్థలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థ్యం, నైపుణ్యం కలిగిన కార్మికులు, అధికారులు ఉన్నారని అయితే బొగ్గు బ్లాకులు లేకపోవడం వల్ల ఇది సాధ్యం కావడంలేదని, ఇకపై వేలంపాటలో పాల్గొనటానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలపడం వల్ల కొత్త బ్లాకులను సింగరేణి సంస్థ చేపట్టడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఇందుకు సింగరేణి సంస్థ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన తన ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# కున్సోత్ బాలు కు నివాళులర్పించిన రేషన్ డీలర్ల సంఘం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, (సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**రుద్రంపూర్ డీలర్ చందులాల్ నాన్న కున్సోత్ బాలు చనిపోయారని తెలియజేయుటకు చింతిస్తు నివాళులర్పించిన రేషన్ డీలర్ల సంఘం.అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని వారు అన్నారు ఈ మధ్యనే వారి తల్లి కూడా చనిపోవడం బాధాకరమని ఒకే సంవత్సరంలో తల్లిదండ్రులను కోల్పోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. మీ కుటుంబాని కి అండగా మేము ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి భానోత్ బాలు, భూక్య ఫుల్ సింగ్, మాణిక్యాల రమేష్, తదితర డీలర్లు పాల్గొన్నారు


# ఎమ్మెస్ జంతుశాస్త్రంలో ద్వితీయ ర్యాంక్ మంగ తేజశ్రీ..



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 12, సి కే న్యూస్ :**ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ హయత్ నగర్ లో చదివిన సామాన్య కుంటుంబానికి చెందిన ప్రియదర్శిని కాలనీ హయత్ నగర్ వాస్తవ్యులు అయిన మంగ వెంకటేష్, బాలమణి దంపంతుల కూతురు తేజశ్రీ మంగ సిపి గెట్ ప్రవేశ పరీక్ష 2025, ఎమ్మెస్ జంతు శాస్త్రం లో ద్వితీయ ర్యాంక్ సాధించినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు, జంతుశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్. ఎస్. నర్సయ్య అభినందించారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్య పరి పరిరక్షణకు ప్రధాన ఆయుధం

- యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి
- పంతంగి గ్రామంలో డోర్ టు డోర్ ఓటర్ ఐడెంటిఫికేషన్ కార్యక్రమం





**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) సెప్టెంబర్ 12:**నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం లో బూత్ నం.18, 19, 20, 21 లో యువజన కాంగ్రెస్ నాయకులు డోర్ టు డోర్ ఓటర్ ఐడెంటిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటర్ల జాబితా పరిశీలన, లోపాల గుర్తింపు, ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వారితో పాటు మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్,నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాల మణికంఠ,పంతంగి యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బోయ సంపత్ తో పాటు పలువురు యువకాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ లిస్టుల్లో డుప్లికేట్ పేర్లు చేర్చడం, నిజమైన ఓటర్ల పేర్లు తొలగించడం, బోగస్ ఓటర్లను నమోదు చేయడం వంటి అక్రమాలు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నాయి అని,ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తూ, ఓటు చోరీకి పాల్పడుతున్న ప్రధాన రాజకీయ శక్తి కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ అని ఆయన ప్రత్యేకంగా గుర్తు చేశారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ, ఎన్నికల వ్యవస్థను మలినం చేస్తోందని మండిపడ్డారు.అలాగే, ఓటు హక్కు అంటే కేవలం ఓటు వేసే హక్కు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రధాన ఆయుధం అని అన్నారు. ప్రజలు నిర్లక్ష్యం చేస్తే అవినీతి శక్తులు ప్రజాస్వామ్యాన్ని కబళిస్తాయని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన రాహుల్ గాంధీ గసందేశాన్ని గుర్తుచేశారు %-% "ఓటు చోరీ అంటే ప్రజాస్వామ్య దోపిడి, ప్రజల స్వరాన్ని దొంగిలించడం". ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ సమస్యలను నాయకులకు వివరించారు. స్థానికులు ఓటు జాబితాల్లో కనబడిన లోపాలపై ఉదాహరణలు చూపించి, వాటిని సరిచేయాలని కోరారు.యువకాంగ్రెస్ నాయకులు ప్రజలకు భరోసా ఇస్తూ %-% భవిష్యత్తులో ఓటు చోరీని అరికట్టడంలో ఎల్లప్పుడూ ముందుంటామని,బీజేపీ వంటి ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు...

## సెప్టెంబర్ 14న భద్రాద్రి జిల్లాలో జరిగే బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయండి.

- పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**సెప్టెంబర్ 14వ తేదీన కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లొ పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు షమిఉద్దీన్ ఆధ్వర్యంలో మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగే జిల్లాస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లాలోని అన్ని జిమ్ సెంటర్లకు చెందిన కోచ్ లకు మరియు జిమ్ అధినేతలకు క్రీడాకారులకు ఈ పోటీలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ తరపున తెలియజేస్తున్నాం . ఈ పోటీలో పాల్గొని బహుమతులు సాధించిన క్రీడాకారులకు సర్టిఫికెట్ మరియు మెమొంటాలు అందజేయబడతాయి. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడికి ఉదయం టిఫిన్ మరియు మధ్యాహ్నం ఉచిత భోజన సదుపాయము కలదు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే పవర్ లిఫ్టింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి 9966588688 నెంబర్ ను సంప్రదించగలరు అని తెలిపారు.

# సమస్యల నిలయంగా ఎస్సీ బాయ్స్ హాస్టల్...

- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో వార్డెన్ ఇష్టారాజ్యం...
- ఒకే కాంపౌండ్ లో రెండు హాస్టల్స్ నిర్వహణ...
- ఏఉద్యోగి ఏ హాస్టలో తెలియని అయోమయంలో విద్యార్థులు, వర్కర్స్...
- ఇద్దరు వంట మనుషులు అవసరముండగా ఒక్కరే ఉండడంతో ఇబ్బందులు...
- వర్షపు నీటితో తడుస్తున్న హాస్టల్ గదులు...
- ఎస్సీ బాయ్స్ హాస్టల్ కు నూతన బిల్డింగ్ నిర్మించాలి..
- తక్షణమే హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలి...
- హాస్టల్ సమస్యలపై సిపిఎం సర్వే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**భద్రాచలం ఎస్సీ బాయ్స్ కాలేజీ మరియు హై స్కూల్ హాస్టల్ సమస్యల నిలయంలో కొట్టుమిట్టాడుతోందని సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి అన్నారు. ఎస్సీ బాయ్స్ హాస్టల్లో సిపిఎం ఆధ్వర్యంలో సమస్యల పై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్వేలో పలు ఆసక్తికరమైన అంశాలు సర్వే బృందం దృష్టికి వచ్చాయని వారు పేర్కొన్నారు. ఒకే కాంపౌండ్ లో కాలేజీ హాస్టల్ మరియు స్కూల్ హాస్టల్ ఉండడంతో ఒక వార్డెన్ పై మరొక వార్డును పెత్తనం చేయడం కాలేజీ విద్యార్థులు పాఠశాల విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పనిచేస్తున్న వంట కుక్ లు, వాచ్ మెన్లు, ఇతర వర్కర్స్ ఏ ఉద్యోగి ఏ హాస్టల్ లో పనిచేస్తున్నారో తెలియని అయోమయంలో ఇటు విద్యార్థులు అటు వర్కర్స్ ఉన్నారని అన్నారు. సుమారు 40 మంది విద్యార్థులు పైచిలుకు ఉన్న కాలేజీ హాస్టల్ లో ఇద్దరు వంట మనుషులు కావలసి ఉండగా కేవలం ఒక్కరే ఉండడంతో వర్కర్ పై పని భారం పడుతోందని, దాని వలన విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించడంలో లోపం జరుగుతుందని విద్యార్థులు తెలిపారని అన్నారు. హాస్టల్ బిల్డింగ్ లోని గదులు అన్ని వర్షపు నీటితో తడుస్తున్నాయని బాత్రూమ్ లలో తలుపులు సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని విద్యార్థులు సర్వే బృందం ముందు వాపోయారు. గత మూడు నెలల క్రితమే కాలేజీ హాస్టల్ కు నూతన వార్డెన్ నియమితులైనప్పటికిని పాత వార్డెన్ గా ఉన్న ప్రస్తుత హై స్కూల్ వార్డెన్ రెండు హాస్టల్ల పై పెత్తనం చలాయిస్తూ నేనే రాజు నేనే మంత్రి అన్నసందంగా ఏ వర్కర్ ఎక్కడ పని చేయాలో, ఏం పని చేయాలో ఉన్నతాధికారులకు సంబంధం లేకుండా తను ఇష్టానుసారంగా, తనకు అనుకూలంగా నియమించుకుంటున్నాడని అన్నారు. కాలేజీ హాస్టల్ తో ఎలాంటి సంబంధం లేకపోయినా కొంతమంది విద్యార్థులకు మాయమాటలు చెప్పి, లోబర్చుకొని తన గుప్పెట్లో పెట్టుకుంటున్నాడన్న విమర్శలు వచ్చాయి అని అన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని బృందం నాయకులు పేర్కొన్నారు.ఈ విషయాలపై తక్షణమే జిల్లా కలెక్టర్, జిల్లా డిడి మరియు ఉన్నతాధికారులు విచారణ చేపట్టి విద్యార్థుల, మరియు వర్కర్స్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఈ సర్వే బృందంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కమిటీ సభ్యులు వార్డు కన్వీనర్ బి కుసుమ, ఎస్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# 14 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఆత్మగౌరవ ర్యాలీ.




- లంబాడీల ఆత్మగౌరవం అని దెబ్బతిస్తే సహించడం.
- భారీగా తరలివచ్చిన లంబాడీలు.
- ఈనెల 14 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆత్మ గౌరవ ర్యాలీ నీ జయప్రదం చేయండి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**భద్రాచలం మండల కేంద్రం లో జరిగిన సమావేశం లో నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సోయం బాపూరావు లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా అసత్య ఆరోపణలు, సుప్రీంకోర్టు లంబాడీలపై దాఖలైన కేసుకు వ్యతిరేకంగా ప్రదర్శన నిర్వహించి ఈ సందర్భంగా లంబాడి నాయకులు మాట్లాడుతూ లంబాడీలు రాజ్యాంగబద్ధంగా షెడ్యూల్ ట్రైబల్ గా ఎస్టీలుగా గుర్తించబడ్డారని బడ్డారని అన్నదమ్ములఉన్న గిరిజన తెగల మధ్య ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ రాజకీయ లబ్ధికోసం ఏజెన్సీలో జి ఓ నెంబర్.3,
5 వ షెడ్యూల్డ్ 1/70 ,పెస చట్టాలు పాలకులు అగ్రవర్ణాలు కాలరాస్తూ ఉంటే రాజ్యాంగ బద్ధంగా ఎమ్మెల్యేగా నియమకమైన తెల్లం వెంకటరావు రాజ్యాంగానికి వ్యతిరేకంగా గిరిజన చట్టాల పరిరక్షణ కోసం చట్టసభల్లో ప్రశ్నించడం మాని లంబాడీల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా ప్రవర్తించడం సబబు కాదని ఇలాంటి వారి పట్ల గిరిజన తెగలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు ఆదివారం ఈ నెల 14న కొత్తగూడెం లో జరిగే గౌరవనీని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ ,టిజి టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ,న్యాయవాది లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, మాన్సింగ్, నరేష్, సీత్య తదితరులు పాల్గొన్నారు

# భూదాన్.. ధన దాహం..!

- రైతుల పేరుతో భూదాన్ భూములకు నకిలీ రైతులకు అప్పనంగా ?ఎకరాకు 16 లక్షలు చెల్లించిన నాటి ఆర్డీవో...
- ఇందులో నాటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే.. ఆర్డీవో ప్రమేయం..
- ఎకరాకు 8 లక్షల చొప్పున వసూలు చేసినట్లు ఆరు పనులు..
- 250 ఎకరాల భూదాన్ భూములకు నష్టపరిహారం..
- ఇందులో నాటి భూదాన్ బోర్డ్ చైర్మన్ ప్రమేయం పైన అనుమానాలు..
- 250 ఎకరాల భూదాన్ భూముల్లో అక్రమాలు నిజమే..
- సీఎం ఆదేశాలతో కొనసాగుతున్న విచారణ..
- నిజమైన రైతులకు న్యాయం జరిగేనా..?
- నాటి నుండి కొనసాగుతున్న పోరాటం ఫలించేనా..?
- నిజమైన భూదాన్ భూముల రైతులకు న్యాయం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నాటి అధ్యక్షుడు, నేటి తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధార సత్యం డిమాండ్..





**రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 12, సికె న్యూస్** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తాటిపర్తి గ్రామ రెవెన్యూ పరిధిలోని భూదాన్ భూముల వ్యవహారంలో అక్రమాలు నిజమేనని విచారణ అధికారులకు తీర్చారు. భూదాన్ భూములలో సాగు చేస్తున్న రైతులకు కాకుండా అధికారులు అప్పనంగా ప్రజాధనాన్ని ఇతరులకు పంచి పెట్టారని నివేదిక సమర్పించారు. 2018 లో గ్రీన్ ఫార్మాసిటీ కోసం భూసేకరణ చేశారు. ఇందులో భూధాన్ బోర్డు కు సంబంధించిన భూములు కూడా ఉన్నాయి. ఈ భూములకు సంబంధించిన పరిహారాన్ని భూదాన్ యజ్ఞ బోర్డ్ పేరుపైన డిపాజిట్ చేసి నిజమైన లబ్ధిదారులకు అందించాలి. కానీ అధికారులు భూదాన్ యజ్ఞ బోర్డ్ పైన డిపాజిట్ చేయలేదని పేర్కొన్నారు. దీంతో కొందరు భూదాన్ భూమిని ప్రభుత్వానికి అప్పగించి డబ్బులు కాజేసినట్లుగా తేలింది. 2016 నుంచి 2022 వరకు జరిగిన ఈ వ్యవహారంలో పై స్థాయి నుంచి మండల స్థాయి రెవెన్యూ అధికారులు అనేక అవకతవకలకు పాల్పడినట్లు స్పష్టం అవుతుంది.

**భూదాన్ భూముల కీలకాంశాలు..**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం తాటిపర్తి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 104లో 516.24 ఎకరాల భూమి ఉంది. దీనిలో 250 ఎకరాలను1955లో ఏప్రిల్ 19న దాతలు భూదాన్ యజ్ఞ బోర్డు కు దానంగా ఇచ్చారు.1955, మే 28న దాన పత్రం అందజేశారు.

1975- 76 సంవత్సరం వరకు రెవెన్యూ రికార్డుల్లో ఈ భూమికి హక్కుదారుగా భూదాన్ ఎక్కిన బోర్డ్ పేరును నమోదు చేయలేదు. 1996లో ఇబ్రహీంపట్నం సెషన్ కోర్టులో దాఖలైన రాజ్యం మేరకు ప్రాథమిక డిక్రి ప్రకారం 104 సర్వే నెంబర్ ను104/1, 104/2 గా విభజించి భూముల్లో ఉన్న వారి పేర్లపై మార్పిడి చేశారు. దాంతో కొందరు 2006-2016 మధ్యకాలంలో క్రయవిక్రయాలు సాగించారు. 2017 లో ప్రభుత్వం నిర్వహించిన భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం (ఎల్ ఆర్ యు పి) సందర్భంగా భూదాన భూములను గుర్తించారు. అంతేకాకుండా పాస్ బుక్కులు జారీ కాకుండా నిలిపివేశారు. 2018 లో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ కోసం 250 ఎకరాల భూదాన్ భూమితో పాటు మిగిలిన భూమికి నోటిఫికేషన్ జారీ చేశారు. 516 ఎకరాల్లో చెరువు, రోడ్లు, ఆలయం తో పోయిన నిర్మాణాన్ని తీసివేసి 415.35 ఎకరాలకు గాను 86 మందికి ఎకరాకు 16 లక్షల చొప్పున పరిహారం ప్రకటించి పంపిణీ చేసి ఆ భూములను టీజీఐఐసీకి అప్పగించారు. పరిహారం పంపిణీ సందర్భంగా భూదాని యజ్ఞ బోర్డును భాగస్వామిగా ప్రకటించినప్పటికీ నోటిఫికేషన్ లో పొజిషన్ లో ఉన్న రైతులకు కాకుండా ఆ భూములను కొనుగోలు చేసిన వారికి పరిహారాన్ని అందజేశారు. 250 ఎకరాల భూదాన్ భూములకు నష్టపరిహారాన్ని ఆ భూములు కొనుగోలు చేసిన వారికి కాకుండా భూములను సాగు చేస్తున్న వారికి చెల్లించాల్సి ఉంది. ప్రస్తుతం ఈ భూములపై ఫిర్యాదులు, అభ్యంతరాలు రావడంతో భూములు నష్టపోయిన వారికి అందజేసే ప్లాట్ల పంపిణీ నిలిపివేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**భూదాన్ భూముల్లో అక్రమం వాస్తవమే..**

తాటిపర్తి భూముల వ్యవహారంలో అక్రమం నిజమేనని తేలిన నేపధ్యంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న నిజమైన భూదాన్ భూముల రైతులకు న్యాయం జరుగుతుందా అని సర్వత్ర ఉత్కంఠ గా ఎదురు చూస్తున్నారు. 2013 లో భూదాన్ యజ్ఞ బోర్డ్ యాచారం తహసిల్దార్ కు ఈ భూములకు సంబంధించిన ఉత్తరం కూడా రాసినట్లు తెలుస్తోంది. నాటి తహసిల్దార్ బాలయ్య ఇవేవీ పట్టించుకోకుండా దాతల వారసుల వైపే ముగ్గు చూపినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో సాగు చేసుకుంటున్నా 83 మంది ఎస్సీ, బీసీ రైతు కుటుంబాలకు ఎటువంటి హక్కులు కల్పించలేదు. ఇందులో అప్పటి భూదాన్ యజ్ఞ బోర్డు చైర్మన్ పైన కూడా అనేక ఆరోపణలు ఉన్నాయి.

**భూములు బుక్కి.. పరిహారం మెక్కి..!**

భూదాన్ భూములను పేదలకు పంచేందుకు ఆచార్య వినోద్ భావే సంకల్పం అక్రమార్కులకు వరంగా మారింది. ఎస్సీలు, బీసీలు సాగు చేసుకుంటున్నా భూములకు భూధాన్ యజ్ఞ బోర్డ్ ప్రొసీడింగ్ లు ఇవ్వకుండా వంచన చేసింది. పేద రైతుల నోట్లో మట్టి కొట్టింది. 2013 లో బోర్డు చైర్మన్ అధికారులతో అంటకాగి, నాటి ఇబ్రహీంపట్నం ఆర్డీవో తో కుమ్మక్కై లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని లూటీ చేసి అమాయక పేద రైతుల ఉసురు తీసుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది పై ప్రభుత్వం చాలా జరుపుతున్న ప్రస్తుతం సదురు ఆర్డిఓ హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ డిపార్ట్మెంట్లో కీలక పదవిలో కొనసాగుతున్నారు. మరి ప్రభుత్వం అటువంటి చర్యలు తీసుకుంటుందో వేసి చూడాలి.

**రైతులకు న్యాయం చేయాలి... దారా సత్యం**

రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని తాటిపర్తి గ్రామ రెవెన్యూ భూతాన్ భూముల రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం యాచారం మండలం పూర్వాధ్యక్షులు దారా సత్యం స్పష్టంగా చేశారు. గత 15 ఏళ్లుగా తాడిపత్రి భూదాన్ భూముల రైతుల న్యాయమైన పోరాటానికి అండగా నిలబడ్డామని పేర్కొన్నారు. కొంతమంది అధికారుల అవినీతి అక్రమాలు తో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తాటిపర్తి భూదాన్ భూముల నిజమైన రైతులకు న్యాయం చేయాలని, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## ఊపిరితిత్తి క్యాన్సర్ నిశ్శబ్ద హంతకి

ప్రపంచవ్యాప్తంగా అతి ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో ఊపిరితిత్తి క్యాన్సర్ ఒకటి. దీని మూలంగా ఏటా 18 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. దీనికి ప్రధాన కారణం ముదిరేవరకూ గుర్తించలేకపోవటం. రొమ్ముక్యాన్సర్ వంటి వాటిల్లో తొలి లక్షణాలు కనిపిస్తుంటాయి. అందువల్ల ముందుగా పసిగట్టే అవకాశముంటుంది. కానీ ఊపిరితిత్తి క్యాన్సర్ అలా కాదు. పైకేమీ తెలియకుండానే లోలోపల వృద్ధి చెందుతూ వస్తుంటుంది. తొలిదశలో గుర్తించటం సవాలేనని చెప్పుకోవచ్చు. ఇందుకు రకరకాల అంశాలు దోహదం చేస్తుంటాయి.

### తొలి లక్షణాలు లేకపోవటం

సాధారణంగా ఊపిరితిత్తి క్యాన్సర్ తొలిదశల్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. ఊపిరితిత్తుల్లో నొప్పిని గుర్తించే గ్రాహకాలు తక్కువగా ఉంటాయి. అందువల్ల కణితి బాగా పెద్దగా అయ్యేంతవరకూ నొప్పి కలగదు. క్యాన్సర్ ముదిరి, మెద వంటి ఇతర భాగాలకు వ్యాపించేంతవరకూ చాలామంది దీన్ని గుర్తించలేకపోతుంటారు.

### ఇతర జబ్బుల లక్షణాలుగా

క్యాన్సర్ లక్షణాలు మొదలైన తర్వాత కూడా అవి ఇతర జబ్బులను పోలి ఉండటం వల్ల బురిడీ కొట్టిస్తుంటాయి. దగ్గు, ఆయాసం, నిస్సత్తువ, ఛాతీలో నొప్పి, పిల్లికూతలు, గొంతు బొంగురు వంటి లక్షణాలను బ్రాంకైటిస్, ఉబ్బసం, సీవోపీడీ వంటి సమస్యలకు చెందినవని పొరపడు తుంటారు. దగ్గినప్పుడు వాంతి పడటాన్ని క్షయగానూ భావిస్తుంటారు. చాలామంది వీటికి చికిత్స తీసుకుంటుంటారు కూడా. చివరికి క్యాన్సర్ను గుర్తించే సరికి చాలా ఆలస్యమైపోతుంది.

### నెమ్మదిగా ముదరటం కూడా

అడినోకార్సినోమా వంటి క్యాన్సర్ రకాలు చాలావరకూ నెమ్మదిగా వృద్ధి చెందుతుంటాయి. అందువల్ల చివరిదశకు చేరుకునేంతవరకూ జబ్బు, లక్షణాలు బయటపడవు. కొందరిలో అసలు ఎలాంటి లక్షణాలూ ఉండక పోవచ్చు. అందుకే చాలామందిలో బాగా ముదిరిన తర్వాతే ఊపిరితిత్తి క్యాన్సర్ నిర్ధారణ అవుతుంటుంది.

### ముందస్తు పరీక్షలు చేయకపోవటం

రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల మాదిరిగా ఊపిరితిత్తి క్యాన్సర్ను పట్టుకోవటానికి ముందస్తు పరీక్షలు చేసే కార్యక్రమాలేవీ లేవు. అతిగా, దీర్ఘకాలంగా పొగ తాగటం వంటి ముప్పు కారకాలు గలవారికి మాత్రమే ముందస్తు పరీక్షలు చేస్తుంటారు. ఈ పరీక్షల అర్హత జాబితాలో లేనివారు చాలామంది వీటిని చేయించుకోవటం లేదు. క్యాన్సర్ ముదిరేంతవరకూ నిర్ధారించలేకపోవటానికి ఇదీ ఒక కారణమే.

### పొగతాగేవారికే వస్తుందనే భావన

సిగరెట్లు, బీడీలు, చుట్టలు కాల్చేవారికే ఊపిరితిత్తి క్యాన్సర్ వస్తుందని భావిస్తుంటారు. ఇది తప్పు. పొగ తాగేవారికి దీని ముప్పు ఎక్కువన్న మాట నిజమే గానీ పొగ తాగనివారికి రాకూడదనేమీ లేదు. సిగరెట్ల జోలికి వెళ్లని ఎంతోమంది దీని బారినపడుతున్నారు. కానీ పొగ తాగటం లేదు కాబట్టి తమకు రాదని చాలామంది ధీమాతో ఉంటుంటారు. దీంతో ఏవైనా అనుమానిత లక్షణాలు కనిపించినా డాక్టర్ను సంప్రదించరు. పొగతాగేవారిలోనూ కొందరు డాక్టర్ దగ్గరికి వెళ్లటానికి సంకోచిస్తుంటారు.



## ఆధ్యాత్మికం : ఇంట్లో కర్పూరం వెలిగిస్తే నెగెటివ్ ఎనర్జీ పోతుందా..

# కర్పూరానికి అంత శక్తి ఉందా..?


*హిందువులు పూజలు చేస్తుంటారు. కొంతమంది రోజు పూజ చేస్తారు.. మరికొందరు వారానికొకసారి .. ఇంకొందరు .. పండగకో.. పబ్బానికోచేస్తారు. పూజ చివరిలో కర్పూరం వెలిగిస్తారు. ఆధ్యాత్మిక గ్రంధాల ప్రకారం.. హారతి ఇచ్చిన తరువాతనే పూజ సంపూర్ణంగా ముగిసిందని భావిస్తారు. పూజలో కర్పూర హారతికి ఎందుకు అంత ప్రాధాన్యత ఉందో తెలుసుకుందాం..*

పూజ చేసేటప్పుడు ఉపయోగించే వస్తువులన్నింటికి శాస్త్రీయ పరంగా.. ఆరోగ్య పరంగా కూడా చాలాఉపయోగాలున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. పూజలో కర్పూరం వెలిగించడం వలన ఇంట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియా నశిస్తుంది. అంతే కాకుండా ఇంట్లో ప్రతికూల శక్తి పాజిటివ్?గా మారుతుందని పండితులు చెబుతున్నారు.

ఆయుర్వేద వైద్యంలో కర్పూరానికి ప్రత్యేక స్థానాన్ని కల్పించారు. సహజ సిద్ధ పద్ధతిలో దీనికి తయారు చేసేవారు ఆవుపేడను.. మోదుగు.. జమ్మి.. రావి.. పుల్లలను .. ఉపయోగిస్తారు. వీటిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. వీటితో తయారు చేసిన కర్పూరం పొగ... పీల్చితే శ్వాశకోస వ్యాధులకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. మరో ముఖ్య విషయం ఏంటంటే.. కర్పూరాన్ని మెత్తగా మిక్సీ చేసి.. నీటిలో కలిపి నేలను తుడిస్తే చీమలు... బ్యాక్టీరియా .. ఇతర హాని కీటకాలు ఉండవు. ఇంట్లో కర్పూరాన్ని గాజు పాత్రలో ఉంచడం వల్ల స్వచ్ఛమైన గాలి ప్రసరిస్తుందని చెబుతున్నారు. ప్రతి రోజు కర్పూరాన్ని వెలిగించడం వలన ఇంట్లో ఉండే చెడుగాలి బయటకు వెళ్లి పర్యావరణం స్వచ్ఛంగా మారుతుంది.కర్పూరాన్ని వెలిగించడం వలన గాలిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుంది. అందుకే కలుషిత ప్రాంతాలలో నివసించే ప్రజలు వ్యాధులను నివారించడానికి కర్పూరాన్ని వెలిగించాలని చెబుతున్నారు.


సహజంగా రాత్రి సమయంలో ప్రతికూల శక్తులు తిరుగుతుంటాయని పండితులు చెబుతుంటారు. ఆధ్యాత్మిక నిపుణులు తెలిపిన వివరాలప్రకారం సాయంత్రం కర్పూరం వెలిగిస్తే.. ఆ పొగ ప్రభావంతో ఇంట్లోకి అలాంటి రావని నమ్ముతుంటారు.

## ఇది తింటే ఎక్కువకాలం బతుకుతారు...
## అమెరికాలోని వెర్మోంట్ యూనివర్సిటీ పరిశోధకులు






హైటెక్? యుగంలో పొద్దున లేచిన దగ్గర నుంచి పడుకోనేంత వరకు బిజీ..బీజీ.. ఈ లైఫ్? లో వేళకాని వేళల్లో ఆహారం తీసుకోవడం, వ్యాయామానికి దూరంగా ఉండటం మొదలైన కారణాలతో చాలామంది బరువు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధిక బరువు కారణంగా ఊబకాయ సమస్యలు తలెత్తి జీవితాంతం అనారోగ్యంతో బాధపడుతూనే ఉంటున్నారు. అలాంటి వాళ్ల పండుమిర్చి తింటే బరువు తగ్గడంతో పాటు ఆయుష్షు కూడా పెరుగుతుందంటున్నారు పరిశోధకులు. పండు మిరపకాయలను తరచూ తినడం వల్ల అధిక బరువు తగ్గించుకోవచ్చని అమెరికాలోని వెర్మోంట్ యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు.. పదహారు వేల మందిపై పరిశోధనలు చేసిన సైంటిస్టులుతరచూ పండు మిరపకాయలు తినడం వల్ల బరువు తగ్గుతారని నిర్ధారించారు.



అంతేకాదు ఇవి తినడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. దీనిలో ఉండే క్యాప్సైసిన్ అనే పదార్థం యాంటీ ఆక్సిడెంట్ పని చేసి శరీరంలోని బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేస్తుంది. దీని ద్వారా మనిషి ఆయుష్షు కూడా పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు.

# జాన్వీ కపూర్.. అందంలో మరో మాయ



బాలీవుడ్‌లో తనదైన స్టైల్‌తో ఎదుగుతూ వస్తోన్న జాన్వీ కపూర్ తాజాగా రెడ్ బ్రైడల్ లుక్‌లో మెరిసింది. ప్రముఖ డిజైనర్ మసాబా రూపొందించిన ఈ లెహంగాలో జాన్వీ ఫోటోషూట్‌లో పాల్గొంది. ఎర్ర రంగు, గోల్డ్ ఎంబ్రాయిడరీతో కూడిన బ్రైడల్ లెహంగా, దీపం వంటి నెక్‌లైన్ కలిగిన బ్లౌజ్, పెద్ద స్కర్ట్ వోరు లుక్స్‌ను మరింత ప్రత్యేకంగా చూపించాయి. కవర్ చేసిన దుపట్టా, వేల్‌తో కవర్ చేసిన హెడ్‌పీస్ ఆమెను సంప్రదాయ రాజకుమారిలా మార్చేశాయి. ఒక్కో ఫోటోలో ఒక్కో యాంగిల్ లో కవర్ చేసిన పోజులు ఫ్యాషన్ ప్రేమికులను ఆకట్టుకున్నాయి. జాన్వీ ఫోటోల్లో కనిపించే పర్సనాలిటీ, ఎక్స్‌ప్రెషన్స్‌లో ఒక కొత్తదనం ఉంది. ఆమె బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచీ, తన స్టైల్, ఫ్యాషన్ ఎంపికల్లో ట్రెండ్ సెట్ చేస్తూ వస్తోంది. తాజాగా వచ్చిన ఈ బ్రైడల్ లుక్ మాత్రం మరింత ఫ్రెష్‌గా, రాయల్‌గా కనిపించింది. మెరిసే దుపట్టా, గ్లోని మేకప్, సింపుల్ జ్యువెలరీతో, సంప్రదాయాన్ని ఆధునికతతో మేళవిస్తూ తన అందాన్ని హైలైట్ చేసింది.ఇక కెరీర్ విషయానికి వస్తే, జాన్వీ 2018లో 'ధడక్' చిత్రంతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తర్వాత కొన్ని బాలీవుడ్ సినిమాల్లో నటించి, తన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. గతంలో కొన్ని హిట్స్, కొన్ని ఫ్లాప్స్ ఎదురైనా, తన శైలిని మాత్రం ఎప్పుడూ మార్చుకోలేదు. ఫ్యాషన్‌లోనూ, సినిమాల్లోనూ ప్రయోగాలు చేయడంలో ముందుంటుంది. ప్రస్తుతం జాన్వీ టాలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. రామ్‌చరణ్‌తో కలిసి 'పెద్ది' చిత్రంలో నటిస్తోంది. అలాగే సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి 'పరమ్ సుందరి' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ ప్రాజెక్ట్స్‌తో పాటు మరికొన్ని బాలీవుడ్ సినిమాలు కూడా జాన్వీ చేతిలో ఉన్నాయి. ఇక ఈ ఫోటోషూట్ ద్వారా జాన్వీ మరోసారి తన మల్టీ డైమెన్షనల్ స్టైల్, గ్లామర్‌తో అభిమానుల మనసు దోచుకుంది.

## ప్రగ్యా జైస్వాల్ ఇష్టమైన రంగులో రాత్రి



## మాధురీ జైన్ జగన్ గందరగోళంలో ప్రశాంతత నెలకొంది



# అనుష్క తర్వాత రేసులో సమంత!





%-%కూలీ%-% రిలీజ్ తో లోకేష్ కనగరాజ్ ఫ్రీ అయిపోయాడు. తదుపరి కర్తవ్యం ఎల్ సీ యూ నుంచి %-%ఖైదీ 2%-%ని పట్టాలెక్కించడమే. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు బ్యాకెండ్ టీమ్ నిర్వహిస్తోంది. రేపటి నుంచి ఆ పను లు మరింత వేగవంత కానున్నాయి. కార్తీ కూడా వీలైనంత త్వరంగా ఆన్ సెట్స్ లోఉన్న ప్రాజెక్టు పూర్తి చేసి లోకేష్ టీమ్ తో కలవాడినికి రెడీ అవుతున్నాడు. ఈసారి ప్రాజెక్ట్ లోకి లోకేష్ లేడీ భామల్ని కూడా తెరపైకి తెస్తున్నట్లు ప్రచారంలో ఉంది. ఇప్పటికే ఓ కీలకపాత్రకు స్వీటీ అనుష్క పేరును పరిశీలి స్తున్నట్లు తెరపైకి వచ్చింది.అనుష్క సైతం ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఆమె పాత్ర వివరాలు రివీల్ కాలేదుగానీ లోకీ టీమ్ తో మాత్రం ఇంటరాక్ట్ అవుతున్నట్లు కోలీవుడ్ మీడియాలో బలమైన ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రాజెక్ట్ రేసులోకి సమంత పేరు తెరపైకి వస్తోంది. సమంతను కూడా ఓ కీలక పాత్రకు పరిశీలిస్తున్నట్లు వినిపిస్తుంది. మరి సమంత రోల్ సపరేటా? ఒకే పాత్ర కోసం అనుష్క, సమంత పేర్లు పరిశీలిస్తున్నారా? అన్నది తేలాల్సిన అంశం. ఎల్ సీ యూ నుంచి రిలీజ్ అయిన ఖైదీ, విక్రమ్ లో లేడీ భామలు ఎక్కడా కనిపించలేదు. అందులో కథ అంతా మేల్ పాత్రల చుట్టూనే నడిపించాడు లోకీ. పాటలకు ఛాన్స్ తీసుకోలేదు. స్టోరీ.. ..గ్రి ప్పింగ్ స్క్రీన్ ప్లేతోనే ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేసాడు. ఈ నేపథ్యంలో ఎల్ సీయూలో అందమైన భామలు యాడ్ అయితే తెర పరిపూర్ణమయ్యేది? అన్న అంశం చర్చకొచ్చింది. ఈ నేపథ్యంలో %-%ఖైదీ 2%-%కి హీరోయిన్ల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. సమంత కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే.

%-%ఖుషీ %-% తర్వాత హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోలేదు. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లు చేయడం తప్ప హీరోయిన్ ఛాన్స్ తీసుకోలేదు. అటు అనుష్క కూడా సీరియస్ గా కెరీర్ ని పట్టాలెక్కించడం లేదు. త్వరలో %-%ఘాటీ%-%తో ప్రేక్షకుల ముందకు రానుంది. ఈ సినిమా మంచి కంబ్యాక్ చిత్రంగా నిలుస్తుందని స్వీటీ కాన్ఫిడెంట్ గా ఉంది. మరో రెండు..మూడు కథలు విని హోల్డ్ లో పెట్టింది. అందులో ఒకటిగా %-%ఖైదీ 2%-% ఉంది. మరి సమంత, అనుష్క ఎంట్రీపై లోకేష్ స్పందిస్తే తప్ప క్లారిటీ రాదు.